E-KABURU E-PAPER

# ఈ-కబురు

@ekaburu.com

ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం

(తేదీ) 16-05-2025 (వారం) శనివారం హైదరాబాద్ పేజీలు–6 e-kaburu.com



హైదరాబాద్ లో ఈడీ దాడులు..రూ.23 కోట్ల విలువ చేసే నగలు స్వాధీనం!
» 2లో

# గడువు ఎలా విధిస్తారు?

## సంచలనంగా ద్రౌపది ముర్ము ప్రశ్నలు!

ఏ ప్రాతిపదికన బిల్లులపై రాష్ట్రపతికి, గవర్నర్కు డెడ్లైన్ ఫిక్స్ చేశారు?

రాజ్యాంగంలో అలాంటి నిబంధనేమీ లేదు

సుప్రీంకోర్టుకు ద్రౌపది ముర్ము 14 ప్రశ్నలు

ఈ అంశంపై రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటు చేసే ఛాన్స్



ఈ-కబురు,ఢిల్లీ: ఇటీవలి కాలంలో సుప్రీంకోర్టు ఇచ్చిన పలు తీర్పులను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తీవ్రంగా ఖండించారు. తమిళనాడు ప్రభుత్వం వర్సెస్ గవర్నర్ కేసులో, రాష్ట్ర బిల్లులపై గవర్నర్, రాష్ట్రపతి నిర్ణయం తీసుకోవడానికి గడువు విధిస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా గవర్నర్తో పాటు రాష్ట్రపతికీ గడువు విధించడంపై తాజాగా ద్రౌపదీ ముర్ము స్పందించారు.

తరువాయి 2లో




# పునరుద్దరిస్తారా జైలుకెళ్తారా?

జులై 23 కల్లా పర్యావరణం పునరుద్ధారించాలె

లేకుంటే కార్యదర్శులకూ జైలు తప్పదు

కంచ గచ్చిబౌలి భూముల కేసులో సుప్రీం కోర్టు

లాంగ్ వీకెండ్ చూసి ఎందుకు మొదలు పెట్టింద్రు

పర్యావరణానికి జరిగిన నష్టాన్ని పూడ్చాల్సిందేనని వ్యాఖ్య

కంచగచ్చిబౌలిలో చెట్లు పెంచకుంటే సీఎస్ జైలుకే!

ఈ-కబురు, : కంచగచ్చి బౌలి భూముల కేసు విచారణ ఇవాళ సుప్రీంకోర్టులో జరిగింది. పర్యావరణానికి జరిగిన నష్టాన్ని పూడ్చాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. జూలై 23 నాటికి పర్యావరణాన్ని పునరుద్ధరించకుంటే సీఎస్ సహా కార్యదర్శులను కూడా జైలుకు పంపాల్సి ఉంటుందంటూ ఘాటైన వ్యాఖ్యలు చేసింది. సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ కేసు విచారణ చేపట్టింది. పర్యావరణ అనుమతులు తీసుకున్నారా? లేదా? అనేది స్పష్టం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని జస్టిస్ బీఆర్ గవాయ్ ప్రశ్నించారు.

తరువాయి 2లో

ఐపీఎల్ జట్లకు ఊరట.. నిర్ణయం మార్చుకున్న దక్షిణాఫ్రికా
» 6లో



బ్యాంకు నామినీ వి-వరాల్లో ఇ-మెయిల్, ఫోన్ నంబర్..!
» 4లో




దురుసు ప్రవర్తన.. టాలీవుడ్ హీరోపై కేసు నమోదు!
» 5లో



## దక్షిణ కాశీగా గొప్ప చరిత్ర కలిగిన కాళేశ్వరం : సీఎం రేవంత్‌రెడ్డి



మాస్టర్‌ప్లాన్ సిద్ధం చేస్తే గోదావరి పుష్కరాలలోపు పనుల పూర్తి

సరస్వతి పుష్కర స్నానం అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

దక్షిణ కాశీగా గొప్ప చరిత్ర కలిగిన కాళేశ్వరానికి రూ.200 కోట్లు కేటాయించి ప్రముఖ పర్యాటక క్షేత్రంగా మారుస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు.
» 2లో

## ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి



ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని కోరుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు.

తరువాయి 3లో

## “పాక్ వద్ద అణ్వాయుధాలు ఉన్నాయా ? : రాజ్‌నాథ్ సింగ్



పాకిస్థాన్ అణ్వాయుధాలను అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ (ఐఏఈఏ) పర్యవేక్షణలోకి తీసుకురావాలని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అభిప్రాయపడ్డారు. పాక్ అత్యంత బాధ్యతారహిత దేశమన్నారు.
» 2లో

## భారత్ నోటి దగ్గర ‘యాపిల్’ లాగేస్తున్న ట్రంప్..!



భారత్‌లో ఐఫోన్లు తయారు చేయాలన్న యాపిల్ ప్లాన్‌ను ట్రంప్ తీవ్రంగా వ్యతిరేకించారు.

యాపిల్ తయారీ ప్లాంట్లు తరలివస్తాయని ఆశలు పెట్టుకొన్న భారత్‌కు నిరాశే మిగిలేట్లు ఉంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వయంగా టిమ్‌కుక్‌తో మాట్లాడి.. భారత్‌కు ప్లాంట్లను తరలించొద్దని కోరారట. ఈ విషయాన్ని అమెరికా అధ్యక్షుడే స్వయంగా వెల్లడించారు. “నాకు టిమ్ కుక్‌తో నిన్న చిన్న సమస్య ఎదురైంది. అతడు భారత్‌లో తయారీ కర్మాగారాల నిర్మాణాలు చేపట్టారు.

తరువాయి 3లో

“



హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై మే 17న నిర్వహించే తిరంగా ర్యాలీలో ప్రతిఒక్కరూ పాల్గొనాలని కేంద్ర మంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన మహిళా మోర్చా సమావేశంలో కిషన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.
» 2లో

మొదటి పేజీ తరువాయి

## దక్షిణ కాశీగా గొప్ప చరిత్ర కలిగిన కాళేశ్వరం : సీఎం రేవంత్‌రెడ్డి



ఈకబురు, : దక్షిణ కాశీగా గొప్ప చరిత్ర కలిగిన కాళేశ్వరానికి రూ.200 కోట్లు కేటాయించి ప్రముఖ పర్యాటక క్షేత్రంగా మారుస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. దేవాదాయ శాఖ మంత్రి సురేఖ, శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్‌లు దేవాలయ అభివృద్ధికి మాస్టర్‌ప్లాన్ సిద్ధం చేస్తే 2027లో జరిగే గోదావరి పుష్కరాలలోపు పనులన్నీ పూర్తి చేస్తామని, పనులకు గ్రీన్ ఛానెల్‌లో నిధులిస్తామని తెలిపారు. ఇక్కడ సరస్వతి నది పుష్కర స్నానం ఆచరించడం తనకు దక్కిన గొప్ప గౌరవమన్నారు. రానున్న మూడేళ్లలో గోదావరి, కృష్ణా నది పుష్కరాలతో పాటు మేడారం జాతరను ఘనంగా నిర్వహిస్తామని ఉద్ఘాటించారు. పుష్కర స్నానం ఆచరించడానికి గురువారం మధ్యాహ్నం హైదరాబాద్ నుంచి మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖతో కలిసి హెలికాప్టర్‌లో ఆయన కాళేశ్వరం చేరుకున్నారు. నది ఒడ్డున ఏర్పాటు చేసిన సరస్వతి విగ్రహాన్ని మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి ఆవిష్కరించారు. సీఎం, ఇతర ప్రజాప్రతినిధులకు అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. సహచర మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులతో కలిసి ముఖ్యమంత్రి శ్రీ కాళేశ్వర, ముక్తీశ్వరస్వామి వార్లను, సరస్వతి దేవిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండితులు వేదాశీర్వచనం చేశారు. అక్కడే ఉన్న మాధవానంద సరస్వతితో సీఎం కాసేపు ముచ్చటించారు. ఈ పుష్కరాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మహాహారతిని తిలకించి పరవశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ''నదులు నాగరికతకు ఆనవాళ్లే కాకుండా వాటిని దేవతలుగా భావిస్తారు. తెలంగాణ ఆవిర్భావం అనంతరం తొలిసారి వచ్చిన సరస్వతి పుష్కరాలివి. ప్రభుత్వం ఇక్కడకు వస్తున్న భక్తులకు మౌలిక వసతులు కల్పిస్తోంది. పుష్కర స్నానం చేస్తే ముక్తి కలుగుతుంది. రానున్న మూడేళ్లలో ప్రముఖ నదుల పుష్కరాలను నిర్వహించడం నాకు దక్కుతున్న అదృష్టంగా భావిస్తున్నా. వాటిని ఘనంగా నిర్వహించేందుకు ఈ పుష్కరాలే పునాది. కాళేశ్వర క్షేత్రం కొలువై ఉన్న మంథని నియోజకవర్గానికి గొప్ప చరిత్ర ఉంది. దేశ ప్రధాని పదవిని అధిష్ఠించిన పీవీ నరసింహారావు ఇక్కడి నుంచే ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించారు. అనంతరం ఆయన వారసుడిగా అడుగు పెట్టిన శ్రీపాదరావు అసెంబ్లీలో స్పీకర్‌గా ఉండి సభను హుందాగా నడిపారు. ఆయన గొప్పతనాన్ని ఇటీవల దావోస్‌లో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం అభినందించి ఆనాటి జ్ఞాపకాలను, నాతో, శ్రీధర్‌బాబుతో పంచుకున్నారు. ఆయన్ను కోల్పోవడం దురదృష్టం. మూడో తరం వారసుడిగా శ్రీధర్‌బాబు రాజకీయాల్లోకి వచ్చారు. ఈ ప్రభుత్వం ఏర్పడిన 16, 17 నెలల్లో ఆయన హయాంలోనే రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ప్రైవేటు రంగంలో లక్ష ఉద్యోగాలను తీసుకురావడంలో ఆయన పాత్ర కీలకం. మంథని ప్రజల ప్రతిష్ఠ పెంచే విధంగా ఆయన పనిచేస్తున్నారు. ఆయన లాంటి నాయకుడు ఉండటం మీ అదృష్టం'' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. సీఎం ప్రసంగం ముగిసిన వెంటనే పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం మహా హారతి క్రతువును ప్రారంభించారు. ఇటు పక్క హారతి జరుగుతుండగా గోదావరి అవతల మహారాష్ట్ర వైపు భారీగా టపాసులు కాల్చడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమం అనంతరం రహదారి మార్గంలో ముఖ్యమంత్రి, మంత్రులు హైదరాబాద్ బయల్దేరారు. కాళేశ్వరం, : ప్రభాత వేళ.. శైవ సన్నిధిలోని కాళేశ్వర త్రివేణి సంగమ తీరం పుష్కర శోభతో పులకించిపోయింది. గురువారం బృహస్పతి మిథున రాశిలో ప్రవేశించగా సరస్వతి పుష్కరాలకు అంకురార్పణ జరిగింది. బహుళ తృతీయ తిథి వేళ వేదమంత్రాల సాక్షిగా పండితులు, రుత్వికులు పుష్కరునికి ఆహ్వానం పలికారు. సుముహూర్త వేళ సరిగ్గా ఉదయం 5.44 గంటలకు సరస్వతి నది పుష్కర సంరంభం ప్రారంభమైంది.. ముందుగా తొగుట పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి తన శిష్యులతో కలిసి జ్ఞాన సరస్వతి ఘాట్ చేరుకున్నారు. పుష్కరుడిని ఆవాహన చేస్తూ గణపతి, పుష్కర, సరస్వతి పూజలు నిర్వహించారు. పీఠాధిపతి త్రివేణి తీర్థంలో మొదటి పుణ్యస్నానం ఆచరించి తన సత్యదండానికి పుష్కరుని జలాలతో అభిషేకం నిర్వహించారు. మంత్రి శ్రీధర్‌బాబు, శైలజారామయ్యర్ దంపతులు పూజల్లో పాల్గొని పుష్కరునికి సారె, చీర సమర్పించారు. అనంతరం నదీ జలాలతో పీఠాధిపతి కాళేశ్వరుడిని అభిషేకించారు. ఆలయంలో ద్విలింగాలకు సుమారు గంటకుపైగా విశేష పూజలు నిర్వహించారు. నుంచి సరస్వతి పుష్కరాలు ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా కాళేశ్వర ముక్తేశ్వర క్షేత్రంలోని త్రివేణి సంగమం వద్ద పవిత్ర సరస్వతి పుష్కర మహోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. సీఎంకు అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం సరస్వతి నదిలో మంత్రులతో కలిసి రేవంత్ రెడ్డి పుణ్యస్నానమాచరించారు. తర్వాత ఏకశిలా విగ్రహాన్ని ఆవిష్కరించి.. సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సరస్వతి పుష్కరాలకు వచ్చే భక్తుల కోసం ఘనంగా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఎలాంటి లోటు లేకుండా ఏర్పాట్లు చేసిన అధికారులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని అన్నారు. రాబోయే గోదావరి, కృష్ణా పుష్కరాలను ఘనంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఇక, మంథని ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మంథని నుంచే పీవీ నరసింహారావు పీవీ తర్వాత శ్రీపాదరావవు స్పీకర్‌గా అద్భుతంగా పని చేశారని కొనియాడారు. శ్రీపాదరావు వారసత్వాన్ని పుణికిపుచ్చుకుని ఆయన కుమారుడు, మంత్రి శ్రీధర్ బాబు ప్రజ సేవ చేస్తున్నారని అన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రావడంలో శ్రీధర్ బాబు కృషి ఎనలేదని ప్రశంసించారు. రాబోయే గోదావరి పుష్కరాలతో పాటు కాళేశ్వరం టెంపుల్ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ కాగా, తెలంగాణలోని కాళేశ్వరంలో సరస్వతినదిలో పవిత్ర స్నానాలు చేసేందుకు లక్షలాది మంది భక్తులు సిద్ధమవుతున్నారు. ఈ పుష్కరాలు కాళేశ్వరం ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను పెంచుతుంది. టెంపుల్ టూరిజంపైతెలంగాణా రాష్ట్రంలోని కాళేశ్వరంలోని త్రివేణీ సంగమంలోను సరస్వతీ నదీ పుష్కరాలు జరుగుతాయి. సరస్వతీ నది ఉత్తరాఖండ్ రాష్ట్రం బద్రీనాథ్ దగ్గరలోని "మన" అనే గ్రామంలో పుట్టింది. అయితే ఈ నది అంతర్వాహిని. అందువల్ల సరస్వతి నదీ పుష్కరాలు "మన" లో జరుగుతాయి. తెలంగాణ, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి భక్తులు వస్తారు. నదిలో సమృద్ధిగా నీళ్లు ఉండి, పుష్కరాలు విజయవంతంగా జరిగేందుకు తెలంగాణ ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుంది.

మొదటి పేజీ తరువాయి

# గడువు ఎలా విధిస్తారు?
## సంచలనంగా ద్రౌపది ముర్ము ప్రశ్నలు!




ఈ క్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము.. రాజ్యాంగంలో అలాంటి నిబంధనేదీ లేనప్పుడు.. సుప్రీంకోర్టు తీర్పు ఎలా ఇచ్చిందని ప్రశ్నించారు. రాజ్యాంగంలోని 143 ఆర్టికల్ కింద ఉన్న ప్రత్యేక అధికారాలను వినియోగించుకొని సుప్రీంకోర్టు తీర్పుపై రాష్ట్రపతి పలు పశ్నలు సంధించారు. ఈ ప్రశ్నలపై న్యాయస్థానం తమ అభిప్రాయాలను తెలియజేయాలని అడిగినట్లు సమాచారం. ఈ అంశంపై స్పందించేందుకు భారత ప్రధాన న్యాయమూర్తిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన జస్టిస్ బీఆర్ గవాయ్ త్వరలోనే రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటు చేసే అవకాశం ఉంది. అలాగే, రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 గవర్నర్ అధికారాలను, బిల్లులకు ఆమోదం తెలపడం లేదా నిలిపివేయడం, రాష్ట్రపతి పరిశీలన కోసం బిల్లును రిజర్వ్ చేయడం వంటి విధానాలను వివరిస్తుందని రాష్ట్రపతి హైలైట్ చేశారు. అయితే, ఈ రాజ్యాంగ ఎంపికలను ఉపయోగించుకోవడానికి గవర్నర్‌కు ఎలాంటి గడువును ఆర్టికల్ 200లో పేర్కొనలేదని అన్నారు.

**సుప్రీంకోర్టును అడిగిన ప్రశ్నలివే..**

**రాష్ట్రపతి, గవర్నర్‌కు కోర్టులు గడువు నిర్దేశిస్తాయా?.**

**రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 కింద బిల్లును సమర్పించినప్పుడు గవర్నర్ ముందున్న రాజ్యాంగపరమైన ఎంపికలేంటి?.**

**రాజ్యాంగంలోని 361వ అధికరణం, 200వ అధికరణం కింద గవర్నర్ చర్యలకు సంబంధించి న్యాయ సమీక్షపై పూర్తి నిషేధం విధిస్తుందా?**

**రాజ్యాంగంలోని ఆర్టికల్ 201 కింద రాష్ట్రపతి రాజ్యాంగ విచక్షణ వినియోగం న్యాయ సమ్మతమైనదా?**

**రాష్ట్రపతి లేదా గవర్నర్ అధికారాలను ఆర్టికల్ 142 కింద సుప్రీంకోర్టు తన సొంత అధికారాలతో ఎలా భర్తీ చేయగలదు?.**

**సుప్రీంకోర్టుకు ఉన్న ప్లీనరీ అధికారాలను రాష్ట్రాలు కేంద్రానికి వ్యతిరేకంగా దుర్వినియోగం చేస్తున్నాయా?.**

**ఆర్టికల్ 201 కింద రాష్ట్రపతి, ఆర్టికల్ 200 కింద గవర్నర్ రాజ్యాంగ విచక్షణాధికారం ఉపయోగించడం న్యాయబద్ధమేనా?.**

**రాజ్యాంగంలో రాష్ట్రపతి అధికారాల మేరకు ఆర్టికల్ 143 కింద సుప్రీం కోర్టు సలహాను పొందడానికి లేదా గవర్నర్, రాష్ట్రపతి అనుమతి కోసం బిల్లును రిజర్వ్ చేయడం లేదా ఇతర విధంగా సుప్రీంకోర్టు అభిప్రాయం పొందడం అవసరమా? అని ప్రశ్నించారు.**

సుప్రీంకోర్టు తీర్పు ఇదే..

తమిళనాడు ప్రభుత్వానికి, గవర్నర్ ఆర్.ఎన్.రవికి మధ్య వివాదానికే గాక అంతిమంగా సుప్రీంకోర్టు చరిత్రాత్మక తీర్పుకు కారణమైంది. దేశ చరిత్రలోనే తొలిసారిగా గవర్నర్ గానీ, రాష్ట్రపతి గానీ ఆమోదించకుండానే చట్టంగా మారిన బిల్లులుగా చరిత్ర సృష్టించాయి!. ఇది భారత శాసననిర్మాణ చరిత్రలోనే కనీవిని ఎరుగని సంఘటనగా నిలిచిపోనుంది. తమిళనాడుకు చెందిన 10 బిల్లులను అసెంబ్లీ రెండోసారి ఆమోదించి పంపినా గవర్నర్ ఆమోదముద్ర వేయకుండా రాష్ట్రపతి పరిశీలనకు పంపడం, అది చట్టవిరుద్ధమని సుప్రీంకోర్టు తేల్చడం తెలిసిందే. వాటికి గవర్నర్ ఆమోదం లభించినట్టుగానే పరిగణిస్తున్నట్టు పేర్కొంటూ ఆర్టికల్ 142 కింద తనకు సంక్రమించిన విశేషాధికారాల ద్వారా ఏప్రిల్ 8న తీర్పు వెలువరించింది. దాంతో గవర్నర్ గానీ, రాష్ట్రపతి గానీ లాంఛనంగా ఆమోదించకుండానే సదరు 10 బిల్లులకు స్టాలిన్ సర్కారు చట్టబద్ధత కల్పించగలిగింది. తీర్పు పూర్తి మేరకు గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. సుప్రీంకోర్టు తీర్పు ఆధారంగానే వాటికి చట్టరూపం కల్పిస్తున్నట్టు అందులో స్పష్టంగా పేర్కొంది. వీటిలో తమిళనాడు వర్సిటీలు, ఫిషరీస్ వర్సిటీ, వైస్ చాన్స్‌లర్ల బిల్లులు తదితరాలున్నాయి.

రాజకీయాలకు అతీతంగా ఉండాలి

రాష్ట్రస్థాయిలో ఒక బిల్లు చట్టంగా రూపొందాలంటే ముందుగా అసెంబ్లీ, తర్వాత గవర్నర్ ఆమోదం పొందాలి. గవర్నర్ దాన్ని ఆమోదించకుండా పెండింగ్‌లో పెట్టవచ్చు. రాష్ట్రపతి పరిశీలనకు పంపవచ్చు. లేదంటే అసెంబ్లీ పునఃపరిశీలన నిమిత్తం తిప్పి పంపవచ్చు. అసెంబ్లీ రెండోసారి ఆమోదించి పంపితే కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో మినహా గవర్నర్ విధిగా అనుమతి తెలిపాల్సిందే. అలాగాక రెండోసారి అసెంబ్లీ ఆమోదం పొందిన బిల్లులను తమిళనాడు గవర్నర్ రాష్ట్రపతి పరిశీలనకు పంపడాన్ని స్టాలిన్ సర్కారు 2023లో సుప్రీంకోర్టులో సవాలు చేసింది.

దీనిపై కోర్టు తీర్పు వెలువరించింది. గవర్నర్ చర్య రాజ్యాంగవిరుద్ధమని, ఆర్టికల్ 200కు ఉల్లంఘనేనని స్పష్టం చేసింది. గవర్నర్ పునఃపరిశీలనకు వచ్చిన 2023 నవంబర్ 18వ తేదీనే బిల్లులకు ఆమోదం లభించినట్టే పరిగణిస్తున్నట్టు పేర్కొంది. అంతేగాక, ''ఇకపై గవర్నర్లు తమ వద్దకొచ్చే బిల్లులపై మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలి. అదే బిల్లు రెండోసారి వస్తే నెలలోపు ఆమోదం తెలిపి తీరాలి'' అని గడువు విధిస్తూ చరిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. తద్వారా గవర్నర్ వ్యవస్థను తక్కువ చేయడం తమ ఉద్దేశం కాదని ఈ సందర్భంగా ధర్మాసనం స్పష్టం చేసింది. ''ఆ స్థానానికి ఉండే అత్యున్నత గౌరవానికి భంగం కలగకుండా చూసుకోవాల్సిన గురుతర బాధ్యత గవర్నర్లపై ఉంటుంది. ప్రథమ పౌరునిగా రాష్ట్ర ప్రయోజనాలే పరమావధి అని ప్రమాణం చేశాక రాజకీయ మొగ్గుదలలు తదితరాలకు అతీతంగా, రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా మెలగాలి. అలాగాక ప్రజలకు ప్రతిరూపమైన అసెంబ్లీ నిర్ణయాలకు విరుద్ధంగా నడుచుకోవడమంటే చేసిన ప్రమాణాన్ని ఉల్లంఘించడమే'' అని స్పష్టం చేసింది.

మొదటి పేజీ తరువాయి

## హైదరాబాద్ లో ఈడీ దాడులు..రూ.23 కోట్ల విలువ చేసే నగలు స్వాధీనం!



**హైదరాబాద్‌లో ఈడీ దాడులు.. వైఎస్ రెడ్డి ఇంట్లో రూ.23 కోట్ల విలువైన డైమండ్స్ సీజ్**

ఈకబురు, హైదరాబాద్: అధికారులు మరోసారి దూకుడు పెంచారు. ముంబై టౌన్ ప్లాన్ డిప్యూటీ డైరెక్టర్ వైఎస్ రెడ్డి రెడ్డి లక్ష్యంగా దాడులు జరుపుతున్నారు. హైదరాబాద్, ముంబైలోని మొత్తం 13 చోట్ల ఏకకాలంలో విస్తృతంగా దాడులు చేపట్టారు. ఆయన ఇంట్లో దాదాపు రూ.23.5 కోట్ల విలువైన బంగారం, డైమండ్స్, రూ.8.6 కోట్ల విలువైన నగదు స్వాధీనం చేసుకున్నారు. కాగా, 41 భవనాలకు అక్రమ అనుమతులు ఇచ్చారని ఆయనపై కేసు నమోదైన విషయం తెలిసిందే. బిల్డర్స్‌తో కుమ్మక్కై అనధికారికంగా అనుమతులు మంజూరు చేసి డబ్బులు దండుకున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. ఇటీవల కాలంలో ఈడీ అధికారులు దూకుడుగా వ్యవహరిస్తున్నారు. కొన్ని రోజుల క్రితమే ఓ రియల్ ఎస్టేట్ కంపెనీ ప్రమోషన్స్ విషయంలో సినీ నటుడు మహేష్ బాబుపై కేసు నమోదు చేసి నోటీసులు ఇచ్చారు. బ్రాండ్ ప్రమోషన్ కోసం మహేష్ బాబు రూ.5.9 కోట్లు తీసుకున్నట్లు ఈడీ అధికారులు గుర్తించారు. అయితే.. సదరు కంపెనీ చేసిన లావాదేవీలన్నీ.. అక్రమ లావాదేవీలే అని ఈడీ అధికారులు గుర్తించారు. ఈ క్రమంలోనే మహేష్ బాబుకు నోటీసులు జారీ చేశారు.

## ట్రంప్‌పై కంగనా ట్వీట్.. జేపీ నడ్డా వద్దన్నారంటూ డిలీట్

'యాపిల్' తయారీ ప్లాంట్లను భారత్‌కు తరలించొద్దని టిమ్ కుక్‌కు సూచించానంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంలో ట్రంప్‌పై నటి, భాజపా ఎంపీ కంగనా రనౌత్ మండిపడ్డారు. ఆయన్ను ప్రధాని మోదీ తో పోలుస్తూ ట్వీట్ చేశారు. అయితే, భాజపా అధ్యక్షుడు జేపీ నడ్డా ఆదేశాల మేరకు దాన్ని డిలీట్ చేశానంటూ అనంతరం మరో ట్వీట్ చేశారు. ''ట్రంప్ వ్యవహార శైలికి కారణం ఏమై ఉండొచ్చు? ఆయన అమెరికాకు అధ్యక్షుడు కావచ్చు.. కానీ, ప్రపంచంలో అత్యంత ప్రియమైన నేత భారత ప్రధానినే. అధ్యక్షుడిగా ట్రంప్‌నకు ఇది రెండో పర్యాయం.. కానీ, భారత ప్రధానికి మూడోది. ట్రంప్‌నకు మించిన వ్యక్తి ఆయన. వ్యక్తిగత అసూయతో, దౌత్యపరమైన అభద్రతాభావంతో ఇటువంటి పనులు చేస్తున్నారా?'' అని ట్రంప్‌ను ఉద్దేశించి కంగనా రనౌత్ తొలుత ట్వీట్ చేసినట్లు తెలుస్తోంది. అయితే, పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డా తనకు ఫోన్ చేసి ఆ ట్వీట్ తొలగించాలని చెప్పారని, దీంతో డిలీట్ చేశానంటూ ఆమె మరో ట్వీట్ చేశారు. తన వ్యక్తిగత అభిప్రాయాన్ని పోస్ట్ చేసినందుకు చింతిస్తున్నట్లు తెలిపారు. భారత్ నోటి దగ్గర 'యాపిల్' లాగేస్తున్న ట్రంప్..! పశ్చిమాసియా పర్యటనలో ఉన్న ట్రంప్.. ఖతర్‌లో జరిగిన ఓ సమావేశంలో యాపిల్ సీఈవో టిమ్ కుక్‌తో భేటీ అయ్యారు. అనంతరం మాట్లాడుతూ.. ''నాకు టిమ్ కుక్‌తో చిన్న సమస్య ఎదురైంది. ఆయన భారత్‌లో తయారీ కర్మాగారాల నిర్మాణాలు చేపట్టారు. అలా చేయడం నాకు ఇష్టం లేదని చెప్పాను. ఫలితంగా అమెరికాలో ఉత్పత్తి పెంచేందుకు యాపిల్ అంగీకరించింది'' అని తెలిపారు. అమెరికా ఉత్పత్తులపై అత్యధిక టారిఫ్‌లు వసూలు చేస్తున్న దేశాల్లో భారత్ ఒకటని




# పునరుద్ధరిస్తారా? జైలుకెళ్తారా?




మొదటి పేజీ తరువాయి

లాంగ్ వీకెండ్ చూసి ఎందుకు చర్యలు మొదలు పెట్టారని ధర్మాసనం మరోసారి ప్రశ్నించింది. నష్టాన్ని పూడ్చేందుకు తీసుకునే చర్యలను స్పష్టంగా చెప్పాలంది. కేంద్ర సాధికార సంస్థ దాఖలు చేసిన నివేదికపై కౌంటర్ దాఖలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫు న్యాయవాది సమయం కోరారు. జూలై 23 కల్లా ఆ ప్రాంతంలో పర్యావరణాన్ని పునరుద్ధరించే చర్యలు చేపట్టాలని కోర్టు తెలిపింది. ఈ మేరకు కేసు విచారణను జులై 23కు వాయిదా 'లాంగ్ వీకెండ్.. అదీ కోర్టుకు సెలవులున్నవి చూసుకుని ప్రీప్లాన్‌తోనే అక్కడ చెట్లన్నీ ధ్వంసం చేశారా? ఉద్దేశపూర్వకంగా విధ్వంసం చేసే ఆలోచన లేకపోతే పనిదినాలైన సోమవారం నుంచి ఆ పనులు చేసుకోవచ్చు కదా? మీరు చేసింది చూస్తుంటే పక్కా ప్లాన్ ప్రకారమే చేసినట్లు ఉంది' అంటూ సుప్రీంకోర్టు రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. 'మిస్టర్ సింఘ్వీ మీరు బుల్డోజర్ల ఫొటోలు చూశారా? డజన్ బుల్డోజర్లను అంత తక్కువ టైంలో మోహరించగలరా? ధ్వంసం చేసిన ప్రాంతంలో పునరుద్ధరణ చర్యలు చేపడతారా? లేక జైలుకు వెళతారా' అంటూ ప్రశ్నలు సంధించింది. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కంచ గచ్చిబౌలి కేసు విచారణను సుప్రీంకోర్టు ప్రధాన యమూర్తి జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ ఆగస్టీన్ జార్జ్ మసీలతో కూడిన ధర్మాసనం గురువారం మరోసారి విచారణ చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం తరపున అభిషేక్ మనుసింఘ్వీ, మేనక గురుస్వామి; బీ ద ఛేంజ్ వెల్ఫేర్ సొసైటీ తరపున సీనియర్ న్యాయవాది దామా శేషాద్రి నాయుడు, పి.మోహిత్‌రావు; మరొకరి తరపున న్యాయవాది ఎస్. నిరంజన్ రెడ్డి, వరుణ్ ఠాకూర్ వాదనలు వినిపించారు. 'ప్రస్తుతం ఆ ప్రాంతంలో పనులన్నీ ఆపేశాం. ఆ భూముల్లో మేము ఎలాంటి కార్యక్రమాలు జరపట్లేదు' అని ప్రభుత్వం తరపున హాజరైన సింఘ్వీ సుప్రీంకోర్టుకు తెలిపారు. అటవీ పునరుద్ధరణ చర్యల్లో భాగంగా మొక్కలు నాటుతున్నట్లు చెప్పారు. దీనికి సంబంధించి ఫొటోలతో కూడిన సమగ్ర నివేదికను కోర్టుకు అందజేస్తామన్నారు. చెట్లు నరికిన ప్రాంతంలోనే మొక్కలు నాటుతున్నారా అని ధర్మాసనం ప్రశ్నించగా, అక్కడ నాటడం లేదని, మరోచోట నాటుతున్న విషయాన్ని పిటిషనర్లు ధర్మాసనం దృష్టికి తెచ్చారు. 104 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న భూమిలో దాదాపు 60శాతం చెట్లు నరికివేశారని అమికస్ క్యూరీ సీనియర్ న్యాయవాది కె.పరమేశ్వర్ చెప్పారు. అక్కడ చదును చేసిన ఫొటోలను సర్వే ఆఫ్ ఇండియా కేంద్ర సాధికార కమిటీ (సీఈసీ)కి ఇచ్చిందన్నారు. సీఈసీ అవన్నీ ధర్మాసనానికి ఇచ్చిందని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వం రిప్లై ఇస్తామంటే తమకేమీ అభ్యంతరం లేదని చెప్పారు. అక్కడ చెట్ల నరికివేతకు అనుమతులు తీసుకున్నారా అని సింఘ్వీని ప్రశ్నించగా.. సెల్ఫ్ సర్టిఫికెట్ తీసుకున్నామని బదులిచ్చారు. 50 హెక్టార్లకు పైగా ఉంటేనే ఈసీ క్లియరెన్స్ తీసుకోవాల్సి ఉంటుందన్నారు.

### రాత్రికి రాత్రే ఎందుకు చేశారు?

డజన్ల కొద్దీ బుల్డోజర్‌లను రాత్రికి రాత్రే అక్కడికి తరలించి వేలాది చెట్లు నరికివేయాల్సిన అవసరం ఏం వచ్చిందని ధర్మాసనం ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. పారిశ్రామిక పార్క్ నిర్మిస్తామని చెబుతూ ప్రభుత్వం అటవీ ప్రాంతాన్ని ధ్వంసం చేసిందని ఎస్.నిరంజన్ రెడ్డి ధర్మాసనానికి చెప్పారు. 'మీరు అక్కడ పారిశ్రామిక పార్క్ నిర్మిస్తారా? లేక మరే ఇతర నిర్మాణం చేస్తారా? అనేది మాకు అప్రస్తుతం' అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. పర్యావరణ అనుమతులు తీసుకున్నారా లేదా అని మరోసారి ధర్మాసనం ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. 'వేలాది చెట్లను నరికివేసిన వీడియోలు చూసి మేం చలించాం. బుల్డోజర్‌ల శబ్దాలకు జంతువులు ప్రాణభయంతో పరుగులు తీశాయి. ఆ ప్రాంతంలో పర్యావరణాన్ని పునరుద్ధరించే ఆలోచన ఉందా? లేక అక్కడే నిర్మించే తాత్కాలిక జైలుకు మీ చీఫ్ సెక్రటరీ, సంబంధిత అధికారులు జైలుకు వెళతారా? అనేది రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించుకోవాలి' అని చీఫ్ జస్టిస్ గవాయి హెచ్చరించారు. కంచ గచ్చిబౌలిలో అటవీ పునరుద్ధరణకు రాబోయే వర్షాకాలమే సరైన సమయమని నిరంజన్ రెడ్డి వాదించారు. హైదరాబాద్‌లో రుతుపవనాల సీజన్ జూన్ మొదటి వారం నుంచే ప్రారంభమవుతుందని చెప్పారు. అటవీ పునరుద్ధరణకు ప్రభుత్వం దగ్గర ఎటువంటి ప్రణాళిక లేదని, కావాలనే, జూలైలో వాయిదాకు కోరుతున్నారన్నారు. విచారణను జూలై 23కు వాయిదా వేసిన ధర్మాసనం.. వంద ఎకరాల పునరుద్ధరణపై ప్రణాళికను సమర్పించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. చెట్ల నరికివేతపై పోరాడిన 200 మంది యూనివర్సిటీ విద్యార్థులపై మూడు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి, కొందరిని జైలుకు పంపారని విజిల్ బ్లోయర్స్ తరపున వరుణ్ ఠాకూర్ వాదనలు వినిపించారు. అయితే ప్రస్తుతం పరీక్షలు జరుగుతున్నాయని, పలువురు విద్యార్థులు జైల్లో ఉన్నారని చెప్పారు. అలాగే ఈ ప్రాంతంలో మూడు స్కూళ్లను కూల్చివేశారని ఆరోపించారు. విద్యార్థులపై కేసుల్ని కొట్టివేయాలని కోరారు. అయితే స్కూళ్లను బుల్డోజ్ చేశారన్న వాదనపై జస్టిస్ గవాయి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ ఆరోపణను మొదటిసారి వింటున్నామని సింఘ్వీ అన్నారు. ఈ అప్లికేషన్ (ఐఏ)ను ఈ కేసుతో కలిపి విచారించడం కుదరదని సీజేఐ స్పష్టం చేశారు. కావాలంటే వేరే పిటిషన్ దాఖలు చేసుకోవాలని ఆదేశిస్తూ... ఐఏను విత్‌డ్రా చే

రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాలను వన్యప్రాణుల రక్షణ చట్టం-1972 నిబంధనల మేరకు రిజర్వు ఫారెస్టుగా ప్రకటించేలా కేంద్ర సాధికార కమిటీ (సీఈసీ) సిఫార్సు చేసింది. భూమి నిర్వహణను కూడా అటవీ శాఖకు అప్పగించాలని అభిప్రాయపడింది. కంచ గచ్చిబౌలి భూవివాదంపై సుప్రీంకోర్టు సిద్ధాంత దాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేంద్ర సాధికార కమిటీ గురువారం సుప్రీంకోర్టుకు మరో నివేదికను అందజేసింది. '400 ఎకరాలపై ఫారెస్టు సర్వే ఆఫ్ ఇండియా అధ్యయనాన్ని పరిశీలించగా.. 56 శాతం అటవీ ప్రాంతమేనని తేలింది. ఇందులో కూడా 7.08 శాతం దట్టమైన అడవి (70 లేదా అంతకంటే ఎక్కువ శాతం చెట్లు), 31.89 శాతం మధ్యస్థ అడవి (70శాతం కంటే తక్కువ 40 శాతం కంటే ఎక్కువ చెట్లు), 17.17 శాతం బహిరంగ అడవి (10-40 శాతం చెట్లు) ఉన్నాయి. ఇదంతా చెట్ల నరికివేతకు ముందు. ఈ గణాంకాలు తెలంగాణ సర్కార్ చెప్పిన దానికంటే చాలా ఎక్కువ. 1.44 శాతం దట్టమైన అడవి, 7.99 శాతం మధ్యస్థ అడవి, 9.5 శాతం బహిరంగ అడవి.. అని సర్కార్ పేర్కొంది. చెట్ల నరికివేత తర్వాత.. ఈ గణాంకాలు 0.002 శాతం దట్టమైన, 0.61శాతం మధ్యస్థ, 7.92 శాతం బహిరంగ అడవిగా ఉన్నాయని పేర్కొంది. '2,300 ఎకరాల భూమిలో గొప్ప జీవవైవిధ్యం దాగిఉంది. ఇది పర్యావరణ పరిరక్షణకు దోహదం చేస్తుంది. ఈ భూమిని కన్జర్వేషన్ రిజర్వ్‌గా లేదా డీమ్డ్ ఫారెస్ట్‌గా ప్రకటించి, అత్యున్నత స్థాయి రక్షణ కల్పించడంపై పరిశీలన చేయాల్సిన అవసరం ఉంది. పారిశ్రామిక పార్కు కోసం పాక్షికంగా తొలగించిన చెట్లను నాటి పునరుద్ధరణ పనులు చేపట్టాలి. ఎలాగూ వర్షాకాలం వస్తోంది కనుక స్థానికంగా ఎదిగే చెట్లు, పొద జాతులను దట్టంగా నాటాలి. నేలతోపాటు తేమ పరిరక్షణ కార్యకలాపాలను చేపట్టాలి. రాష్ట్రంలోని అటవీ భూముల పరిశీలన కోసం క్షేత్రస్థాయి అటవీ అధికారులు, పర్యావరణ శాస్త్రవేత్తలు, ఐటీ, రిమోట్ సెన్సింగ్ నిపుణులు, సర్వే ఏజెన్సీలతో కమిటీని పునర్నియమించాలి. అటవీ ప్రధాన సంరక్షణాధికారి, భూ పరిపాలన ప్రధాన కమిషనర్, భూ యాజమాన్య విభాగాల సీనియర్ అధికారులు, న్యాయ నిపుణులు, పర్యావరణ శాస్త్రవేత్తలతో కూడిన ఉన్నతస్థాయి సమన్వయ కమిటీని వేసి ప్రభుత్వ, సంస్థాగత భూములను గుర్తించాలి. తడి భూములు (సంరక్షణ-నిర్వహణ) నియమాలు-2017 ప్రకారం.. ఈ ప్రాంతంలోని అన్ని నీటి వనరులను తడి భూములుగా రక్షించేందుకు, హైదరాబాద్ విశ్వవిద్యాలయ ప్రాంగణంలోకి ప్రవహించే అన్ని మురుగునీటి అవుట్‌లెట్ల మూసివేతకు వైల్డ్‌లైఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా లేదా మరో ప్రముఖ సంస్థ ద్వారా కంచ భూముల సమగ్ర పర్యావరణ అంచనా వేయించాలి' అని నివేదికలో సీఈసీ సిఫార్సు చేసింది.



## రాంగ్ రూట్ డ్రైవింగ్... పైగా ట్రాఫిక్ పోలీసులపై గుస్సా...

**గచ్చిబౌలిలో యువకుడిపై కేసు నమోదు**

ఈకబురు, శేరిలింగంపల్లి : రాంగ్ రూట్లో వచ్చిన ఓ వాహనదారుడు అడ్డుకోబోయిన ట్రాఫిక్ ఎస్ఐపై దురుసుగా ప్రవర్తించి... ఎస్ఐ చేతిలోని ట్యాబ్ లాక్కొని విధులకు ఆటంకం కలిగించాడు. దీంతో ట్రాఫిక్ పోలీసులు యువకునిపై పిర్యాదు చేయడంతో గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. గచ్చిబౌలి ట్రాఫిక్ ఎస్ఐ రమేష్, హెడ్ కానిస్టేబుల్ గోపాల్, హోంగార్డులు గురువారం ఉదయం 11 గంటల సమయంలో శ్రీరాంనగర్ కాలనీలోని యూటర్న్ వద్ద విధులు నిర్వహిస్తున్నారు. రాంగ్ రూట్లో వచ్చిన అభిషేక్ గుప్తా అనే వ్యక్తి బైక్ ను ఆపారు. రాంగ్ రూట్లో వచ్చినందుకు చలానా విదిస్తామని, ఫోన్ నెంబర్ చెప్పాలని అడగగా ఆయన పోలీసులతో వాగ్వివాదానికి దిగాడు. ట్రాఫిక్ ఎస్ఐ చేతిలోని ట్యాబ్ ను లాక్కొని దురుసుగా ప్రవర్తించాడు. బైక్ ను ఆపే అక్కు ట్రాఫిక్ పోలీసులకు లేదని చిందులు వేశాడు. దీంతో ట్రాఫిక్ ఎస్ఐ రమేష్ గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## పెండ్లి పేరుతో చీటింగ్ చేసిన యువకుడు అరెస్ట్..




ఈకబురు, శేరిలింగంపల్లి : పెళ్లి చేసుకుంటానని నమ్మించి ఓ యువతితో తన కామవాంఛ తీర్చుకొని చీటింగ్ చేసిన వ్యక్తిని రాయదుర్గం పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మణికొండ పంచవటి కాలనీకి చెందిన ప్రైవేటు ఉద్యోగిని గీతాంజలి(24) కి వనస్థలిపురం కి చెందిన సుమన్ (29)అనే వ్యక్తితో పెద్దల సమక్షంలో 2024 సెప్టెంబర్ నెలలో ఎంగేజ్మెంట్ జరిగింది. అప్పటినుండి ఇద్దరూ తరచూ ఫోన్లో మాట్లాడుకునేవారు. ఎలాగూ పెండ్లి చేసుకుంటున్నాం కదా అని సుమన్ గీతాంజలి తో పలుమార్లు శారీరకంగా కలిశాడు. ప్రస్తుతం పెండ్లి చేసుకుందాం అని గీతాంజలి సుమన్ ని అడిగితే తనకు ఈ పెండ్లి ఇష్టం లేదని, ఏం చేసుకుంటావో చేసుకో అని బెదిరింపులకు పాల్పడ్డాడు. ఇదే విషయం పై సుమన్ కుటుంబ సభ్యులను నిలదీస్తే వారు పెండ్లికి నిరాకరించారు. తనను పెళ్లి పేరుతో చీటింగ్ చేసిన సుమన్ పై గీతాంజలి రాయదుర్గం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని బుధవారం సుమన్ ని అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించారు.

## గచ్చిబౌలిలో బోర్డు తిప్పేసిన సాఫ్టువేర్ సంస్థ



గచ్చిబౌలి పోలీసు స్టేషన్ ముందు నిరుద్యోగులు



WHEREAS, the COMPANY after having satisfied itself that the MEMBER has all the requisite qualifications for being taken as a MEMBER has selected him forappointment at its establishment;

WHEREAS, the SURETY has agreed to stand surety in consideration of the COMPANY having engaged the MEMBER on the terms and conditions herein provided for the due fulfillment and observation of the terms and conditions herein provided

Candidate Signature Surety Signature

వ్యూరోపోల్ సంస్థ నిరుద్యోగులకు చేసిన అగ్రిమెంట్

**రోడ్డున పడిన 200 మంది ఉద్యోగులు**
**ఒక్కొక్కరి వద్ద రూ.2 నుంచి 2.50 లక్షలు వసూలు**

ఈకబురు, శేరిలింగంపల్లి : గచ్చిబౌలిలో ఓ సాఫ్ట వేర్ సంస్థ బోర్డు తిప్పేసింది. ఉద్యోగాల పేరు చెప్పి దాదాపు 200 మంది నిరుద్యోగుల నుంచి కోట్లాది రూపాయలు వసూలుచేసి నిలువునా ముంచింది. సాఫ్టవేర్ సంస్థ యాజమాన్యానికే చెందిన కన్సల్టెన్సీ ద్వారా ఒక్కో నిరుద్యోగి వద్ద 2 నుంచి 2.50 లక్షల రూపాయలు వసూలు చేసి రెండు నెలల్లోనే బిచానా ఎత్తేశారు. తాము మోసపోయిన విషయం గుర్తించిన ఉద్యోగులు ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులతో కలిసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు బాధితుల కథనం ప్రకారం ఇలా ఉన్నాయి...

హైటెక్ సిటీ పరిధిలోని మాదాపూర్ లో గత కొన్ని నెలల క్రితం స్కిల్ హబ్ కన్సల్టెన్సీ ని కొంతమంది వ్యక్తులు ప్రారంభించారు. వివిధ జాబ్ పోర్టల్ల ద్వారా ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులను సంప్రదించిన ఈ కన్సల్టెన్సీ ప్రతినిధులు సాఫ్టవేర్ సంస్థలో ఉద్యోగాలు కల్పిస్తామంటూ నమ్మించారు. వార్షిక వేతనం ప్యాకేజీకి అనుగుణంగా ఒక్కొక్కరి వద్ద 2 నుంచి 2.50 లక్షలు వసూలు చేశారు. సాఫ్టవేర్ ఉద్యోగం ఆశతో రెండు తెలుగు రాష్ట్రాల్లోని దాదాపు 200 మంది నిరుద్యోగులు ఈ కన్సల్టెన్సీ లో డబ్బులు కట్టారు. డబ్బులు కట్టిన నిరుద్యోగులకు గచ్చిబౌలి ప్లాటినం భవనం 9వ అంతస్తులో గల వ్యూరోపోల్ క్రియేటీవ్స్ అండ్ ఐటీ సొల్యూషన్ సాఫ్టువేర్ సంస్థలో ఉద్యోగం ఇచ్చారు. మొదట మూడు నెలల ట్రైనింగ్ ఇచ్చి ట్రైనింగ్ లో కనబరిచిన నైపుణ్యం ఆధారంగా ఉద్యోగాల్లో చేర్చుకుంటామని చెప్పారు. ఈ మేరకు ఒక సంవత్సరం బాండ్ రాయించుకున్నారు. వర్క్ ఫ్రమ్ హోమ్ ద్వారా రెండు నెలల పాటు ట్రైనింగ్ ఇచ్చారు. ఈ రెండు నెలల్లో కొంతమందికి వేతనాలు ఇచ్చి, మరికొందరికి ఇవ్వలేదు. మే 7వ తేదీన రోజు మాదిరిగానే కార్యాలయానికి వచ్చిన ఉద్యోగులకు తాళం వేసిన కార్యాలయం దర్శనమిచ్చింది. అక్కడి సెక్యూరిటీని వాకబు చేయగా సదరు కార్యాలయాన్ని ఖాళీ చేసినట్లుగా వారు చెప్పారు. దీంతో తాము మోసపోయామని గుర్తించిన నిరుద్యోగులు గురువారం ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ సుధాకర్ తో కలిసి గచ్చిబౌలి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నిరుద్యోగులు మాట్లాడుతూ డిగ్రీ, బీటెక్ పూర్తి చేసి ఉద్యోగాల కోసం చూస్తున్న తమను సాఫ్ట్వేర్ ఉద్యోగం పేరుతో నిలువునా ముంచారని వాపోయారు. వ్యూరోపోల్ సంస్థ హెడ్ పెరుగు మాధవరావు అకౌంట్ కు తాము ఒక్కొక్కరం 2 నుంచి 2.50 లక్షల రూపాయలు చెల్లించినట్లు తెలిపారు. తమను ఎంపిక చేసిన స్కిల్ హబ్ కన్సల్టెన్సీ, వ్యూరోపోల్ సంస్థ ఒకే వ్యక్తికి చెందినవిగా గుర్తించి.. మాదాపూర్ కు వెళ్లగా కన్సల్టెన్సీ సైతం మూసివేసి ఉందన్నారు. వ్యూరోపోల్ కార్యాలయం ఉన్న ప్లాటినం భవనంలో విచారిస్తే గత ఆరు నెలల క్రితమే ఆఫీస్ ప్రాంగణాన్ని ప్రారంభించినట్లుగా తెలిసిందని, భవన యజమానికి అద్దె సైతం చెల్లించలేదని చెప్పారని నిరుద్యోగులు వాపోయారు. తమ వద్ద దాదాపు 5 కోట్ల రూపాయల మేర వసూలు చేసి బిచానా ఎత్తేసిన సాఫ్ట్వేర్ సంస్థపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని పోలీసులను కోరారు.

## పాక్ వద్ద అణ్వాయుధాలు భద్రంగా ఉన్నాయా ? : రాజ్‌నాథ్ సింగ్

శ్రీనగర్: పాకిస్థాన్ అణ్వాయుధాలను అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ (ఐఏఈఏ) పర్యవేక్షణలోకి తీసుకురావాలని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అభిప్రాయపడ్డారు. పాక్ అత్యంత బాధ్యతారహిత దేశమన్నారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం తొలిసారి కశ్మీర్‌లోని శ్రీనగర్‌లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ తీసుకున్న చర్యల్లో అతి పెద్దదిగా ఆపరేషన్ సిందూర్ నిలిచిందని పేర్కొన్నారు. పాకిస్థాన్ అణ్వాయుధ బెదిరింపులను పెడచెవినపెట్టి మన సైన్యం తీసుకున్న చర్యలే భారత ఉగ్రవాద వ్యతిరేక దృఢ సంకల్పానికి నిదర్శనమని అన్నారు. ''భారత్‌కు పలుమార్లు పాకిస్థాన్ బాధ్యతారహిత అణు బెదిరింపులు చేయడాన్ని యావత్ ప్రపంచం చూసింది. ఇప్పుడు శ్రీనగర్ సాక్షిగా ప్రపంచాన్ని నేనొకటి అడగాలనుకుంటున్నాను.. 'అసలు పాకిస్థాన్ చేతుల్లో అణ్వాయుధాలు సురక్షితంగానే ఉన్నాయా?' అని రాజ్‌నాథ్ సింగ్ ప్రశ్నించారు. పాక్ నిలబడినచోట నుంచి భిక్షగాళ్ల క్యూ మొదలు ''పాక్ ఉగ్రవాదుల్ని మన దళాలు లక్ష్యంగా చేసుకున్నాయి. మన సైనికుల గురి ఎంత కచ్చితంగా ఉంటుందనేది ప్రపంచానికి తెలుసు. ఒకసారి వారు గురిపెడితే ఇక శత్రువుల తలలు లెక్కపెట్టుకోవడమే. పాక్ గురించి ఏం చెప్పగలం? పాక్ ఎక్కడ నిలబడితే అక్కడి నుంచి భిక్షగాళ్ల వరస మొదలైనట్లు లెక్క. చిప్పపట్టుకుని మరోసారి ఐఎంఎఫ్ ముందు ఎలా నిల్చొందో విన్నారు కదా! మనదేశం మాత్రం ఐఎంఎఫ్‌కు రుణాలిచ్చే దేశాల విభాగంలోకి వచ్చింది. మీ శౌర్యపరాక్రమాలు నాకు తెలుసు. పహల్గాం వంటి దాడులపై మీలో రగులుతున్న ఆగ్రహజ్వాల కూడా నాకు ఎరుకే. దేశమంతటా ఇదే ఆగ్రహావేశాలు రగిలాయి. ఒంట్లో రక్తం సలసలా మరుగుతుంటే ఎలా ఉంటుందో తెలుసు. ఆ కోపావేశాలను సరైన దిశలోకి మళ్లించి, పహల్గాంపై మీరు ప్రతీకారం తీర్చుకున్న తీరు నాకెంతో ఆనందం కలిగించింది'' అని రాజ్‌నాథ్ చెప్పారు. సైనిక సహకారంతో ఈ ప్రాంతం నుంచి ఉగ్రవాదాన్ని త్వరలోనే తరిమికొడతామని, మన సార్వభౌమత్వంపై ఏ ఒక్కరూ కన్నేయకుండా చేస్తామని ప్రకటించారు. సైన్యాన్ని చూసి దేశం గర్విస్తోందని, ఆ సందేశాన్ని ప్రజల తరఫున తాను శ్రీనగర్‌కు తీసుకువచ్చానని చెప్పారు. పహల్గాం ఉగ్రదాడిని ప్రస్తావిస్తూ... ముష్కరులు దేశ ఐక్యతను విచ్ఛిన్నం చేయడానికి యత్నించారని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ''వారు మన నుదుటిపై దాడి చేశారు. మనం వారి ఛాతీని గాయపరిచాం. భారత వ్యతిరేక శక్తులకు తమ గడ్డపై ఆశ్రయం కల్పించకపోవడమే పాకిస్థాన్ గాయాలు నయం కావడానికి ఏకైక మార్గం. ప్రపంచంలో తమకు ఎక్కడా భద్రతలేదని ఉగ్రవాదులు, వారి నేతలు గ్రహించాలి. ఉగ్రవాదాన్ని అంతం చేయడానికి ఎంతవరకైనా వెళ్తామని ప్రపంచానికి చాటిచెప్పాం'' అని ఆయన అన్నారు. బలగాలతో ముచ్చటించిన రాజ్‌నాథ్... ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడంపై సైన్యాన్ని ప్రశంసించారు. సైనిక ఉన్నతాధికారులను కలిసి ప్రస్తుత పరిస్థితిని సమీక్షించారు. భారత్ సైన్యం కూల్చివేసిన పాక్ డ్రోన్లు, క్షిపణుల శకలాలను ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాలతో కలిసి పరిశీలించారు. అంతకుముందు సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది కూడా కశ్మీర్‌లో పర్యటించారు. సైన్యం కనపరిచిన పోరాటపటిమను కొనియాడారు. చినార్‌కోర్‌లోని డాగర్స్ డివిజన్‌లో అన్నిర్యాంకుల అధికారులతో సమావేశమయ్యారు.



## భారత్ నోటి దగ్గర 'యాపిల్' లాగేస్తున్న ట్రంప్..!



యాపిల్ తయారీ ప్లాంట్లు తరలివస్తాయని ఆశలు పెట్టుకొన్న భారత్‌కు నిరాశే మిగిలేట్లు ఉంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వయంగా టిమ్‌కుక్‌తో మాట్లాడి.. భారత్‌కు ప్లాంట్లను తరలించొద్దని కోరారట. ఈ విషయాన్ని అమెరికా అధ్యక్షుడే స్వయంగా వెల్లడించారు. ''నాకు టిమ్ కుక్‌తో నిన్న చిన్న సమస్య ఎదురైంది. అతడు భారత్‌లో తయారీ కర్మాగారాల నిర్మాణాలు చేపట్టారు. అలా చేయడం నాకు ఇష్టం లేదని చెప్పాను. ఫలితంగా అమెరికాలో ఉత్పత్తి పెంచేందుకు యాపిల్ అంగీకరించింది'' అని వ్యాఖ్యానించారు. నిన్న ఖతార్‌లో జరిగిన ఓ సమావేశం సందర్భంగా యాపిల్ సీఈవో టిమ్ కుక్‌తో ట్రంప్ భేటీ అయ్యారు. అమెరికా ఉత్పత్తులపై అత్యధిక టారిఫ్‌లు వసూలు చేస్తున్న దేశాల్లో భారత్ ఒకటని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. ఇప్పటికే చైనాపై భారీగా టారిఫ్‌లు విధించడం.. అమెరికాతో దానికి మధ్య తీవ్రమైన అభిప్రాయ భేదాలు ఉండటంతో యాపిల్ అప్రమత్తమైంది. అగ్రరాజ్యానికి అవసరమైన ఐఫోన్లు మొత్తాన్ని భారత్‌లో తయారు చేయించి ఎగుమతి చేయించేలా ప్రణాళికలు సిద్ధం చేసింది. మన దేశంలో ఫాక్స్‌కాన్, టాటా ఎలక్ట్రానిక్స్ సంస్థలు ఐఫోన్ అసెంబ్లింగ్ చేస్తున్నాయి. ఇటీవల కంపెనీ సీఈవో టిమ్ కుక్ కూడా ఈ విషయాన్ని వెల్లడించారు. అమెరికా మార్కెట్లో జూన్ త్రైమాసికంలో విక్రయించే ఐఫోన్లలో అత్యధికంగా భారత్‌లో తయారైనవే ఉంటాయని.. అదే ఐపాడ్స్, మ్యాక్‌బుక్, యాపిల్ వాచ్‌లు, ఎయిర్‌పాడ్స్ వంటివి మాత్రం వియత్నాం నుంచి దిగుమతి చేసుకొంటామన్నారు. చాలా వస్తువులపై భారత్ జీరో టారిఫ్‌లు ఆఫర్ తమ దేశం నుంచి దిగుమతి చేసేకొనే చాలా రకాల వస్తువులపై భారత్ జీరో టారిఫ్‌లను ఆఫర్ చేసిందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. ''అమెరికాకు భారత్ ఓ డీల్‌ను ఆఫర్ చేసింది. ఇది ప్రాథమికంగా జీరో టారిఫ్‌లది'' అని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే భారత్‌అమెరికా దేశాలు వాణిజ్య ఒప్పందంపై జోరుగా చర్చలు జరుపుతున్నాయి. వీటి పురోగతి గొప్పగా ఉందని ఏప్రిల్ 30వ తేదీ ట్రంప్ స్వయంగా వెల్లడించారు. త్వరలోనే ఒప్పందానికి వస్తామని నాడు ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## 17న తిరంగా ర్యాలీలో ప్రతిఒక్కరూ పాల్గొనాలి

హైదరాబాద్: హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై మే 17న నిర్వహించే తిరంగా ర్యాలీలో ప్రతిఒక్కరూ పాల్గొనాలని కేంద్ర మంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన మహిళా మోర్చా సమావేశంలో కిషన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ''దేశ రక్షణ కోసం పోరాడుతున్న భారత సైనికులకు మద్దతుగా నిలిచేందుకు, వారి త్యాగాలకు అభినందనలు తెలిపేందుకు ట్యాంక్‌బండ్‌పై చేపడుతున్న తిరంగా ర్యాలీని విజయవంతం చేయాలి. మహిళా మోర్చా ఆధ్వర్యంలో స్వయం సహాయక బృందాలు, ఎన్జీవోలు, అన్ని వర్గాల ప్రజలు ర్యాలీలో పాల్గొనేలా పనిచేయాలి'' అని కిషన్‌రెడ్డి సూచించారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, కార్యదర్శులు మాధవీలత, జయశ్రీ పాల్గొన్నారు.

తెలంగాణ మహిళల ఆత్మగౌరవాన్ని తాకట్టుపెట్టారు

రామప్ప దేవాలయానికి వచ్చిన మిస్‌వరల్డ్ పోటీదారుల కాళ్లను తెలంగాణ మహిళలతో, దళిత, గిరిజన యువతులతో కడిగించడం రేవంత్‌రెడ్డి ప్రభుత్వ అహంకారానికి నిదర్శనమని కిషన్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో ఆరోపించారు. మహిళా సాధికారతకు, ధైర్యసాహసాలకు ప్రతీకైన రాణి రుద్రమదేవి ఏలిన గడ్డపై తెలంగాణ మహిళలను అవమానించడం దురదృష్టకరమన్నారు. ఈ ఘటనపై మహిళా లోకానికి సీఎం రేవంత్‌రెడ్డి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

తెలంగాణ యువతులు విదేశీ వనితల కాళ్లు కడగటాన్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నట్లు భాజపా జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ తెలిపారు. విదేశీ యువతుల కాళ్ల వద్ద తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని తాకట్టుపెట్టారని ఆమె మండిపడ్డారు. మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్, భాజపా మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డిలు సైతం ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు.



## తుర్కియే సంస్థపై వేటు.. 'సెలెబి' సెక్యూరిటీ క్లియరెన్స్ రద్దు



**మన దేశంలోని వివిధ విమానాశ్రయాల్లో భద్రతా పరమైన సేవలందిస్తున్న తుర్కియే సంస్థ 'సెలెబి ఏవియేషన్'కు సెక్యూరిటీ క్లియరెన్స్ రద్దు చేసింది.** ఈకబురు,:

పాకిస్థాన్‌కు మద్దతుగా నిలిచిన తుర్కియేపై ఇప్పటికే దేశవ్యాప్తంగా తీవ్ర నిరసనలు వ్యక్తమవుతుండగా.. తాజాగా కేంద్ర ప్రభుత్వం కూడా చర్యలకు ఉపక్రమించినట్లు తెలుస్తోంది. మన దేశంలోని వివిధ విమానాశ్రయాల్లో భద్రతా పరమైన సేవలందిస్తున్న తుర్కియే సంస్థ సెలెబి ఏవియేషన్‌కు సెక్యూరిటీ క్లియరెన్స్ రద్దు చేసింది. జాతీయ భద్రతను దృష్టిలో ఉంచుకొని తక్షణమే ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందని పేర్కొంటూ బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ (BCAS) ఆదేశాలు జారీ చేసింది. అంతకుముందు ఇదే అంశంపై పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు జమ్మూలో మాట్లాడుతూ.. జాతీయ భద్రతను దృష్టిలో ఉంచుకొని నిర్ణయం తీసుకుంటామన్నారు. ఇది భద్రతాపరమైన అంశమని, సంబంధిత ఏజెన్సీలతో మాట్లాడుతున్నామని చెప్పారు. ఇలా చెప్పిన కొన్ని గంటల్లోనే సదరు కంపెనీపై చర్యలు తీసుకుంటూ ప్రభుత్వం నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి.

**ఉద్రిక్తతల వేళ.. ఊపందుకున్న 'బాయ్‌కాట్ తుర్కియే' నినాదం!**

తుర్కియేకు చెందిన సెలెబి ఏవియేషన్.. భారత్‌లోని పలు విమానాశ్రయాల్లో భద్రతాపరమైన సేవలు అందిస్తోంది. 'సెలెబీ ఎయిర్‌పోర్టు సర్వీసెస్ ఇండియా' పేరుతో గ్రౌండ్ హ్యాండ్లింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. 'సెలెబీ దిల్లీ కార్గో టెర్మినల్ మేనేజ్‌మెంట్ ఇండియా' మాత్రం దిల్లీ విమానాశ్రయంలో కార్గో సేవలను అందిస్తోంది. అత్యంత కీలకమైన భద్రతా పనులను ఈ సంస్థ పర్యవేక్షిస్తుంది. గ్రౌండ్‌లో విమానాలకు నిర్దేశం చేసే ర్యాంప్ సర్వీసులు, విమాన సమతుల్యతను నిర్ధరించే లోడ్ కంట్రోల్, ప్రయాణికుల బోర్డింగ్‌కు అవసరమైన బ్రిడ్జిలను అనుసంధానం చేయడం, కార్గో, పోస్టల్, గోదాముల నిర్వహణ వంటి కీలక వ్యవహారాలను నిర్వహిస్తోంది.మరోవైపు పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలే లక్ష్యంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన వేళ.. దాయాది దేశానికి తుర్కియే మద్దతుగా నిలిచిన విషయం తెలిసిందే. డ్రోన్లు, క్షిపణులను పాకిస్థాన్‌కు అందించిన ఆ దేశంపై భారత్ వ్యాప్తంగా తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి. 'బాయ్‌కాట్ తుర్కియే' నినాదం జోరుగా సాగుతోంది. ఇప్పటికే ట్రావెల్ ఏజెన్సీలు అక్కడికి బుకింగ్‌లు నిలిపివేశాయి. పలు యూనివర్సిటీలు కూడా ఆ దేశంతో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేసుకున్నాయి. అక్కడ నుంచి దిగుమతయ్యే వస్తువులను నిషేధించాలనే డిమాండ్లు వస్తున్న నేపథ్యంలోనే కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి





Shri Rajnath Singh Ji,
Hon'ble Minister of Defence
South Block,
New Delhi.

(Bandi Sanjay Kumar)

ఈకబురు,హైదరాబాద్: ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని కోరుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. ''బకాయిల చెల్లింపు విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్యపూరిత ధోరణితో లక్షల మంది పేద విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడింది. ఇంటర్, డిగ్రీ, ఇంజినీరింగ్, నర్సింగ్ సహా వేల కాలేజీలు పూర్తిగా సంక్షోభంలో కూరుకుపోయాయి. గత భారాస ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు బకాయిలు చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. గత నాలుగేళ్లుగా రూ.8 వేల కోట్ల బకాయిలు పేరుకుపోయాయి. ఫీజు చెల్లించకపోతే సర్టిఫికెట్లు ఇచ్చేది లేదని ప్రైవేట్ కాలేజీ యాజమాన్యాలు తెగేసి చెప్పడంతో విద్యార్థులు అటు ఉద్యోగానికి దరఖాస్తు చేసుకోలేక, ఇటు ఉన్నత విద్యను అభ్యసించే అవకాశం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇకనైనా ఫీజు బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి'' అని సంజయ్ లేఖలో పేర్కొన్నారు.



# ట్రంప్‌తో భేటీ అయిన ముకేశ్ అంబానీ

**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ భేటీ అయ్యారు.**

**దోహ:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ఆసియా అపర కుబేరుడు, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ భేటీ అయ్యారు. అరబ్ దేశాల పర్యటనలో ఉన్న ట్రంప్.. ఖతార్ చేరుకున్నారు. అగ్రరాజ్యాధినేత కోసం ఎమిర్ ఆఫ్ ఖతార్ దోహాలో ప్రభుత్వ విందు ఏర్పాటుచేశారు. ఈ విందుకు ముకేశ్ అంబానీ కూడా హాజరయ్యారు. ఈసందర్భంగా ట్రంప్‌తో ఆయన సమావేశమయ్యారు. విందుకు హాజరైన అంబానీని ట్రంప్, ఖతార్ ఎమిర్ సాదరంగా ఆహ్వానించారు. ఇక, రెండోసారి అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన అనంతరం ట్రంప్‌ను అంబానీ కలవడం ఇది రెండోసారి. ఈ ఏడాది జనవరిలో ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన సమయంలో 100 మందికి ఇచ్చిన ప్రత్యేక విందులో నీతాముకేశ్ అంబానీ పాల్గొన్న సంగతి తెలిసిందే. కాగా.. అమెరికా అధ్యక్షుడి నిర్ణయాలతో రిలయన్స్ వ్యాపారాలకు కనెక్షన్ ఉంది. గతేడాది వెనెజువెలా నుంచి ముడి చమురు దిగుమతిని పునః ప్రారంభించడానికి అమెరికా నుంచి రిలయన్స్ మినహాయింపులు పొందింది. అయితే వెనెజువెలా చమురు కొనుగోలు చేస్తున్న దేశాలపై 25% టారిఫ్‌ను ట్రంప్ విధించడంతో ఆ దిగుమతి ఆగిపోయింది. రష్యా నుంచి ముడిచమురును రిలయన్స్ దిగుమతి చేసుకొని, పెట్రోలు వంటి ఇంధనాలు తయారుచేసి వాటిని అమెరికాకు విక్రయిస్తోంది. గూగుల్, మెటా వంటి అమెరికా దిగ్గజాలకు రిలయన్స్ జియోలో వాటాలున్నాయి. ఖతార్‌తోనూ రిలయన్స్‌కు వ్యాపార సంబంధాలున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో ట్రంప్‌అంబానీ భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది.

30 నిమిషాలు ఆలస్యంగా మస్క్..

ఈ విందుకు టెస్లా అధినేత ఎలాన్ మస్క్ కూడా హాజరయ్యారు. అయితే, ఆయన 30 నిమిషాలు ఆలస్యంగా వచ్చినట్లు తెలుస్తోంది. ఇక, న్యూస్‌మ్యాక్స్ వ్యవస్థాపకుడు క్రిస్ రూడీ, బ్లాక్‌స్టోన్ సీఈఓ స్టీఫెన్ తదితర వ్యాపార ప్రముఖులు ఈ విందులో పాల్గొన్నారు.





# భారీ లాభాల్లో సూచీలు.. 25 వేల పైకి నిఫ్టీ.. కారణాలు ఇవే!

**భారీ లాభాల్లో సూచీలు.. 25 వేల పైకి నిఫ్టీ.. కారణాలు ఇవే!**
**స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 1200, నిఫ్టీ 394 పాయింట్లు చొప్పున లాభపడ్డాయి.**

**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాల నేపథ్యంలో ఉదయం నష్టాల్లో ట్రేడయిన సూచీలు.. మధ్యాహ్నం తర్వాత ఒక్కసారిగా దూసుకెళ్లాయి. అమెరికా భారత్ మధ్య ట్రేడ్ డీల్‌పై డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు పాజిటివ్ సెంటిమెంట్‌కు కారణమయ్యాయి. ముఖ్యంగా రిలయన్స్, ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్ వంటి స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతు సూచీలకు కలిసొచ్చింది. ఆటో, మెటల్, ఐటీ, ఫైనాన్షియల్ స్టాక్స్ రాణించాయి. మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు స్వల్పంగా లాభపడ్డాయి. ఈ క్రమంలో సెన్సెక్స్ 82 వేలు దాటగా.. నిఫ్టీ 25వేల మార్కు అందుకుంది.

అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సంకేతాలతో సెన్సెక్స్ ఉదయం 81,354.43 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,330.56) స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. మధ్యాహ్నం వరకు స్వల్ప శ్రేణిలో ఒడుదొడుకులు ఎదుర్కొన్న సూచీ.. తర్వాత ఒక్కసారిగా దూసుకెళ్లింది. ఇంట్రాడేలో 82,718.14 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 1200 పాయింట్ల లాభంతో 82,530.74 వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా 394 పాయింట్లు లాభంతో 25061 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.52గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఇండస్ ఇండ్ బ్యాంక్ మినహా అన్ని షేర్లూ లాభాల్లో ముగిశాయి. టాటా మోటార్స్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, అదానీ పోర్ట్స్, ఎటర్నల్, మారుతీ సుజుకీ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 63 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 3177 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

**కారణాలు ఇవే...**

తమ దేశం నుంచి దిగుమతి చేసేకొనే చాలా రకాల వస్తువులపై భారత్ జీరో టారిఫ్‌లను ఆఫర్ చేసిందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటన చేశారు. ఇప్పటికే భారత్‌అమెరికా దేశాలు వాణిజ్య ఒప్పందంపై చర్చిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆయన నుంచి వచ్చిన ఈ ప్రకటన పాజిటివ్ సెంటిమెంట్‌కు కారణమైంది. అమెరికాఇరాన్ మధ్య న్యూక్లియర్ డీల్ జరగొచ్చన్న వార్తల కారణంగా క్రూడాయిల్ ధర బ్యారెల్‌కు 2 డాలర్ల మేర క్షీణించింది. ఇరాన్‌పై ఆంక్షలు తొలగితే గ్లోబల్‌గా క్రూడ్ సప్లయ్ పెరుగుతుంది. మన మార్కెట్‌పై విదేశీ సంస్థాగత మదుపర్ల విశ్వాసం కొనసాగుతోంది. గడిచిన 20 ట్రేడింగ్ సెషన్లలో 19 రోజులు నికర కొనుగోలుదారులుగా ఉన్నారు. రూ.50వేల కోట్లు విలువైన ఈక్విటీ షేర్లను కొనుగోలు చేశారు. అమెరికా డాలర్ ఇండెక్స్ కాస్త బలహీన పడి 100.74కు చేరింది. ఫిబ్రవరిలో 109.88గా ఉంది. డాలర్ బలహీన పడితే భారత్ వంటి మార్కెట్లకు విదేశీ పెట్టుబడులు సమకూరుతాయి. దేశీయంగానూ పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి. ఏప్రిల్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం ఆరేళ్ల కనిష్ఠస్థాయికి చేరి 3.16 శాతంగా నమోదైంది. ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టడంతో ఆర్‌బీఐ వడ్డీ రేట్లు తగ్గించొచ్చన్న అంచనాలు కూడా మార్కెట్లు రాణించడానికి దోహదపడ్డాయి.

# బ్యాంకు నామినీ వివరాల్లో ఇ-మెయిల్, ఫోన్ నంబర్..!




**అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లు తగ్గించేందుకు ఆర్‌బీఐ నామినీల ఫోన్ నంబర్లు, ఇ-మెయిల్ వివరాలు కూడా తీసుకోవాలని భావిస్తోంది.**

బ్యాంకు డిపాజిటర్ల ప్రయోజనాలను కాపాడేందుకు మరో కీలక నిర్ణయం తీసుకునేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిద్ధమవుతోంది. నామినీ ఫారాల్లో నామినీల పేర్లతో పాటు ఇమెయిల్, వారి ఫోన్ నంబర్ వంటి వివరాలనూ జోడించాలని భావిస్తోంది. దీనిపై బ్యాంకులు, ప్రభుత్వం నుంచి అభిప్రాయాలను కోరుతోంది. అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్ల సంఖ్యను తగ్గించే ఉద్దేశంతో ఆ దిశగా అడుగులు వేస్తున్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి.

బ్యాంకు ఖాతాదారులు ఒక్కో ఖాతాకు నలుగురిని నామినీలుగా నియమించుకునే అవకాశం కల్పించే బ్యాంకింగ్ చట్టాల సవరణ బిల్లు 2024కు ఇటీవల పార్లమెంట్ ఆమోదం తెలిపింది. దీని ప్రకారం నగదు డిపాజిట్లు, ఫిక్స్‌డ్ డిపాజిట్ల సమయంలో నామినేషన్ వివరాలను తెలియజేయాల్సి ఉంటుంది. ఇలా నామినీ వివరాల సేకరణ సమయంలో వారి ఫోన్ నంబర్, ఇమెయిల్ వివరాలు కూడా సేకరించాలని ఆర్‌బీఐ భావిస్తోంది. ఇందుకోసం బ్యాంకింగ్ కంపెనీస్ (నామినేషన్) రూల్స్, 1985ను అప్‌డేట్ చేయాల్సి ఉంటుంది.

ఆర్థికరంగంలో ముఖ్యంగా బ్యాంకుల్లో అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లను తగ్గించే ఉద్దేశంతో ఆర్‌బీఐ ఆ దిశగా వివరాలు సేకరించాలని భావిస్తోందని ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న ఓ వ్యక్తి 'ఎకనమిక్ టైమ్స్'కు వెల్లడించారు. నామినీ చిరునామా, అకౌంట్ హోల్డర్ వివరాలు మారినా నామినీల వివరాలు సేకరించడం ద్వారా సమాచారం చేరవేయడం సాధ్యమవుతుందని తెలిపారు. తాము తెరిచిన పొదుపు, కరెంట్ ఖాతాలను ఏవో వ్యక్తిగత కారణాల వల్ల కొనసాగించలేకపోవడం, ఆ ఖాతాలను మూసివేయకపోవడం, కాలవ్యవధి దాటినా డిపాజిట్లను ఉపసంహరించకపోవడం, ఖాతాదారులు మరణిస్తే, చట్టబద్ధ వారసులు లేదా నామినీలు ఈ డిపాజిట్లను తీసుకోవడానికి ముందుకురాకపోవడం వల్ల ఇలాంటి 'క్లెయిమ్ చేయని డిపాజిట్ల' సమస్య తలెత్తుతోంది. సాధారణంగా పదేళ్లపాటు ఉండే ఈ నగదును బ్యాంకులు ఆర్‌బీఐకి బదిలీ చేయాల్సి ఉంటుంది. దీన్ని తగ్గించే దిశగా ఆర్‌బీఐ అడుగులు వేస్తోంది.




## సిద్ధమవుతున్న టాటా ఆల్ట్రోజ్ ఫేస్‌లిఫ్ట్:
# లాంచ్ ఎప్పుడంటే?

**ప్రముఖ వాహన తయారీ సంస్థ టాటా మోటార్స్.. ఆల్ట్రోజ్ ఫేస్‌లిఫ్ట్‌ను లాంచ్ చేయడానికి సిద్ధమవుతోంది. 2020లో మార్కెట్లో విడుదలైన తరువాత.. ఈ హ్యాచ్‌బ్యాక్ (ఆల్ట్రోజ్) మొదటిసారి ఫేస్‌లిఫ్ట్ రూపంలో రానుంది. ఇది మల్టిపుల్ వేరియంట్లలో.. అప్డేటెడ్ డిజైన్, లేటెస్ట్ ఫీచర్లతో మార్కెట్లో అడుగుపెట్టనుంది.**

2025 టాటా ఆల్ట్రోజ్ లేదా ఆల్ట్రోజ్ ఫేస్‌లిఫ్ట్.. స్మార్ట్, ప్యూర్, క్రియేటివ్, అకంప్లిష్డ్ ఎస్, అకంప్లిష్డ్ ప్లస్ ఎస్ అనే ఐదు వేరియంట్లలో అందుబాటులో ఉంటుంది. ఈ కొత్త కారు 1.2లీటర్ పెట్రోల్, 1.2లీటర్ CNG, 1.5 లీటర్ టర్బో డీజిల్ అనే ఇంజిన్ ఆప్షన్లను పొందుతుంది. టాటా ఆల్ట్రోజ్ ఫేస్‌లిఫ్ట్ ఫీచర్స్ అనేవి ఎంచుకునే వేరియంట్ మీద ఆధారపడి ఉంటాయి. ప్రొజెక్టర్ హాలోజన్ హెడ్‌లైట్లు, ఎల్ఈడీ టెయిల్ లైట్స్, ఫ్లష్ డోర్ హ్యాండిల్స్, 90 డిగ్రీస్ ఓపెనింగ్ డోర్స్, 3D ఫ్రంట్ గ్రిల్, మల్టిపుల్ ఎయిర్‌బ్యాగులు, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ ప్రోగ్రామ్ వంటి మరెన్నో ఫీచర్స్ ఈ కారులో ఉంటాయని తెలుస్తోంది. డిజైన్ కొంత స్టాండర్డ్ మోడల్ మాదిరిగా ఉన్నప్పటికీ.. కొన్ని అప్డేట్స్ గమనించవచ్చు. ఇది ఈ నెల 22న లాంచ్ అవుతుందని సమాచారం.

# మరింత తగ్గుతున్న గోల్డ్ రేటు: ఆల్‌టైమ్ గరిష్ఠాల నుంచి..



అమెరికా ప్రతీకార సుంకాల కారణంగా భారీగా పెరిగి.. లక్ష రూపాయలు దాటేసిన బంగారం ధరలు ఇప్పుడిప్పుడే తగ్గుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో ఇప్పుడిప్పుడే టారిఫ్ భయం తగ్గుతోంది. ఇటీవలే అమెరికా చైనా వంటి దేశాలు టారిఫ్‌లను 115 శాతం తగ్గించుకున్నాయి.

ఈ రోజు కూడా బంగారం ధరలు భారతదేశంలో గరిష్టంగా రూ.2130 తగ్గింది. మరోవైపు వెండి ధరలు కూడా తగ్గాయి. ఢిల్లీలో కేజీ బంగారం రూ. 97000 వద్ద ఉంది. గ్లోబల్ మార్కెట్లో స్పాట్‌గోల్డ్ ఔన్సు 16 డాలర్లు తగ్గి.. 3160 డాలర్ల వద్ద ట్రేడయింది. వెండి ఔన్స్ 32 డాలర్ల వద్ద కొనసాగింది. ఏప్రిల్ 2025లో ఔన్స్ 3500 డాలర్ల వరకు వెళ్ళింది.

ఆల్‌టైమ్ గరిష్టాల నుంచి బంగారం ధర 10 శాతం తగ్గింది. తాజాగా గోల్డ్ 3150 డాలర్ల స్థాయికి చేరింది. ఇండియన్ మార్కెట్లో కూడా లక్ష రూపాయలు దాటేసింది బంగారం సుమారు 7000 రూపాయల కంటే ఎక్కువ తగ్గింది.

అమెరికా చైనా ప్రతీకార సుంకాల విషయం ఒక ఒప్పందానికి రావడం, ఇండియా పాకిస్తాన్ ఉద్రిక్తతలు తగ్గడం వంటివన్నీ బంగారం ధరలు తగ్గడానికి ప్రధాన కారమైనట్లు తెలుస్తోంది.



# బేబీ జోడీ రిపీట్.. క్లాప్ కొట్టిన రష్మిక!

బేబీ మూవీతో సూపర్ హిట్ కొట్టిన జోడీ ఆనంద్ దేవరకొండ- వైష్ణవి చైతన్య. వీరిద్దరి క్రేజీ కాంబో మరోసారి రిపీట్ కానుంది. ఆనంద్, వైష్ణవి మరోసారి లవ్ ఎంటర్‌టైనర్‌తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. తాజాగా కొత్త సినిమాకు సంబంధించిన పూజా కార్యక్రమం గ్రాండ్‌గా జరిగింది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇవాళ హైదరాబాద్‌లో నిర్వహించిన పూజా కార్యక్రమానికి నేషనల్ క్రష్ రష్మిక మందన్నా క్లాప్ కొట్టి షూటింగ్ ప్రారంభించారు. దీనికి సంబంధించిన ఫోటోలను నిర్మాణ సంస్థ సోషల్ మీడియాలో పంచుకుంది.

ఈ కార్యక్రమంలో రష్మిక మందన్నా క్లాప్ కొట్టగా.. శివాజీ కెమెరా స్విచ్చాన్ చేయగా.. డైరెక్టర్స్ వెంకీ అట్లూరి. కళ్యాణ్ శంకర్ స్క్రిప్ట్ అందించారు. జూన్‌లో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమవుతుందని మేకర్స్ తెలిపారు. ఈ లవ్ స్టోరీకి ఆదిత్య హాసన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీకి హేషమ్ అబ్దుల్ వహాబ్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై నాగ వంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించి మరిన్ని వివరాలు ప్రకటించనున్నారు.



## దురుసు ప్రవర్తన..
# టాలీవుడ్ హీరోపై కేసు నమోదు!

**బంజారాహిల్స్:** రాంగ్‌రూట్‌లో కారు నడపడమే కాకుండా ట్రాఫిక్ పోలీసులపై దురుసుగా ప్రవర్తించిన సినీ హీరో బెల్లంకొండ శ్రీనివాస్ పై జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. వివరాల్లోకి వెళితే.. జూబ్లీహిల్స్ జర్నలిస్ట్‌కాలనీలో నివసించే బెల్లంకొండ శ్రీనివాస్ మంగళవారం మధ్యాహ్నం కారులో జూబ్లీహిల్స్ రోడ్డునెంబర్-45 వైపు నుంచి జర్నలిస్ట్‌కాలనీ వరకు వచ్చి చౌరస్తాలో రాంగ్‌రూట్‌లో తన ఇంటికి వెళుతుండగా అక్కడ విధుల్లో ఉన్న ట్రాఫిక్ కానిస్టేబుల్ నరేష్ అతడిని అడ్డుకున్నాడు.
దీంతో బెల్లంకొండ శ్రీనివాస్ సదరు ట్రాఫిక్ కానిస్టేబుల్‌తో దురుసుగా ప్రవర్తించడమేగా అతడి పైకి దూసుకెళ్లేందుకు ప్రయత్నించాడు. దీంతో కానిస్టేబుల్ భయంతో పక్కకు తొలగిపోవడంతో ప్రమాదం తప్పింది. ఈ సంఘటనను ఓ వాహనదారుడు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో ఇది కాస్తా వైరల్ కావడంతో జూబ్లీహిల్స్ పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. ఆయన మద్యం సేవించి వాహనం నడుపుతున్నాడా? అన్న విషయం తేలాల్చి ఉంది. శ్రీనివాస్‌ను స్టేషన్‌కు పిలిపించి విచారించనున్నారు. జూబ్లీహిల్స్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.




# 'ది హాలీవుడ్ రిపోర్టర్ ఇండియా'పై విజయ్ దేవరకొండ!

తెలుగు సినీ హీరో విజయ్ దేవరకొండ క్రేజ్ ఇప్పుడు హాలీవుడ్ మీడియా దృష్టిని ఆకర్షిస్తోంది. ప్రముఖ పత్రిక 'ది హాలీవుడ్ రిపోర్టర్ ఇండియా' తన తాజా ఎడిషన్ కవర్ పేజీపై విజయ్ దేవరకొండను ప్రచురించింది. "విజయ్ దేవరకొండ: ది మ్యాన్ ఆన్ ఎ మిషన్" అనే ఆకర్షణీయ టైటిల్‌తో విడుదలైన ఈ మ్యాగజైన్ దృష్టిని సొంతం చేసుకుంటోంది. "ఆత్మవిశ్వాసం, ఆకర్షణతో నిండిన విజయ్ దేవరకొండను మేము క్యాప్చర్ చేశాం. తన రాబోయే చిత్రం 'కింగ్డమ్'తో విజయ్ ఒక స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు" అని 'ది హాలీవుడ్ రిపోర్టర్ ఇండియా' తమ సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొంది.
విజయ్ దేవరకొండ ప్రస్తుతం తన పాన్‌ఇండియా చిత్రం "కింగ్డమ్"తో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ సినిమాను శ్రీకర స్టూడియోస్ సమర్పణలో, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్స్‌పై నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ప్రతిభావంతుడైన దర్శకుడు గౌతమ్ తిన్ననూరి ఈ చిత్రాన్ని స్పై యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాపై ఇప్పటికే పాన్‌ఇండియా స్థాయిలో భారీ అంచనాలు నెలకొన్నాయి. "కింగ్‌డమ్" జూలై 4, 2025న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది.

ఈ చిత్రంలో విజయ్ దేవరకొండతో పాటు భాగ్యశ్రీ బోర్సే, సత్యదేవ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం, గిరీష్ గంగాధరన్ మరియు జోమన్ టీ. జాన్ సినిమాటోగ్రఫీ, నవీన్ నూలి ఎడిటింగ్‌తో ఈ చిత్రం సాంకేతికంగా కూడా ఉన్నతంగా రూపొందుతోంది. 'కింగ్‌డమ్' విడుదల కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# స్పాటిఫై కీలక నిర్ణయం.. పాకిస్తాన్ పాటలు డిలీట్




ప్రముఖ మ్యూజిక్ ఫ్లాట్‌ఫామ్ సంస్థ స్పాటిఫై కీలక నిర్ణయం తీసుకుంది. ఇండియా పాకిస్తాన్ మధ్య ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ఆ దేశానికి చెందిన పాటలను తొలగించింది. భారత ప్రభుత్వం ఆదేశాలతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. ఇప్పటికే అన్ని ఓటీటీ ఫ్లాట్‌ఫామ్స్, మీడియా స్ట్రీమింగ్ సేవలు, డిజిటల్ మాధ్యమాల్లో పాకిస్తాన్‌కు సంబంధించిన వెబ్ సిరీస్‌లు, సినిమాలు, పాటలు, పాడ్‌కాస్ట్‌లు, ఇతర కంటెంట్ సైతం తొలగించాలని కేంద్రం ఆదేశించిన సంగతి తెలిసిందే. దీంతో స్పాటిఫై సైతం పాక్ పాటలను తన ఫ్లాట్‌ఫామ్ నుంచి డిలీట్ చేసింది. దీంతో పాకిస్తాన్‌కు చెందిన ఫేమస్ 'జోల్', 'మాండ్' అనే పాటలను స్పాటిఫై నుంచి తొలగించారు. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్ నటుడు ఫవాద్ ఖాన్ సినిమాపై నిషేధం విధించారు. ఆయన హీరోగా నటించిన అబీర్ గులాల్ సినిమాను కూడా భారత్‌లో బ్యాన్ చేశారు. అంతేకాకుండా ఆయనతో పాటు పలువురు పాక్ నటీనటులను నిషేధించారు. అంతకుముందు పాకిస్తానీ నటులు మావ్రా హోకేన్, మహిరా ఖాన్ సినిమాలైన 'సనమ్ తేరి కసమ్', 'రయీస్' చిత్రాల పోస్టర్లను సైతం తొలగించారు. కాగా.. భారతదేశ సార్వభౌమాధికారం, సమగ్రత, జాతీయ భద్రత కోసమే కేంద్రం చర్యలు చేపట్టినట్లు వెల్లడించింది.

# 'ప్రేమించడం.. ప్రేమించబడటం.. రెండూ కర్మలే'.. ఆసక్తిగా టీజర్



దేవన్, ధన్య బాలకృష్ణన్ ప్రధాన పాత్రల్లో నటిస్తోన్న తాజా చిత్రం 'కృష్ణలీల'. ఈ చిత్రాన్ని హీరో దేవన్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్నారు. తాజాగా ఈ మూవీ టీజర్‌ను మేకర్స్ విడుదల చేశారు. 'ప్రేమించడం.. ప్రేమించబడటం.. రెండూ కర్మలే.'.. ప్రేమ అనే ధర్మం దేవతలైనా.. రాక్షసులైనా.. యోగి అయినా..భోగి అయినా ఎవరైనా అనుభవించాల్సిందే' అనే డైలాగ్‌తో టీజర్ ప్రారంభమైంది. టీజర్‌లో 'ఈ ప్రేమను అనైతికంగా అనుభవించాలనుకున్నా.. దూరం పెట్టాలనుకున్నా.. అది నీకు సరైన పాఠం నేర్పుతుంది' అనే డైలాగ్ వింటే ప్రేమ అనే కోణంలోనే తెరకెక్కించినట్లు తెలుస్తోంది. ఈ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రంలో వినోద్ కుమార్ , పృధ్వీ, రవి కాలే , తులసి, సరయు , ఆనంద్ భరత్ కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతమందించారు.



# రాజ్‌తో సమంత ఫొటో.. దర్శకుడి సతీమణి పోస్ట్ వైరల్

**'ది ఫ్యామిలీమ్యాన్ సీజన్ 2' దర్శకుడు రాజ్ నిడిమోరు , నటి సమంత రిలేషన్‌లో ఉన్నారంటూ కొంతకాలంగా ప్రచారం జరుగుతోన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే రాజ్ సతీమణి శ్యామాలి తాజాగా ఒక సందేశాత్మక పోస్ట్‌ను నెట్టింట షేర్ చేశారు.**
'ది ఫ్యామిలీమ్యాన్ సీజన్ 2' దర్శకుడు రాజ్ నిడిమోరు , నటి సమంత గురించి కొంతకాలంగా నెట్టింట వార్తలు చక్కర్లు కొడుతోన్న విషయం తెలిసిందే. ఇటీవల తరచూ కలిసి కనిపించడంతో వీరిద్దరూ రిలేషన్‌లో ఉన్నారని ప్రచారం జరుగుతోంది. ఇదిలా ఉండగా, 'శుభం' సక్సెస్‌లో భాగంగా ఆ చిత్ర బృందం, దర్శకుడు రాజ్ నిడిమోరుతో కలిసి దిగిన ఫొటోలను బుధవారం సమంత ఇన్‌స్టాలో షేర్ చేశారు. 'శుభం'తో అద్భుతమైన ప్రయాణం మొదలైందని పేర్కొన్నారు. ఈ ఫొటో అంతటా వైరల్‌గా మారిన తరుణంలో రాజ్ సతీమణి శ్యామాలి తాజాగా ఇన్‌స్టా వేదికగా ఒక సందేశాత్మక పోస్ట్ పెట్టారు. "నా గురించి మాట్లాడేవారికి.. నా తరఫున మాట్లాడేవారికి.. నేను చెప్పేది వినేవారికి.. నా గురించి వార్తలు వినేవారికి.. నా గురించి రాసే వారికి.. నా కోసం ఆలోచించేవారందరికీ దేవుడు ఆశీర్వాదం, ప్రేమ ఉండాలని కోరుకుంటున్నా" అనే పోస్ట్‌ను ఆమె షేర్ చేశారు. ఆమె ఉన్నట్టుండి ఇలాంటి సందేశం ఎందుకు షేర్ చేశారా? అని మాట్లాడుకుంటున్నారు. తన భర్త రాజ్, నటి సమంత గురించి వార్తలు వస్తున్న వేళ.. ఆమె ఈ పోస్ట్ చేయడంతో ఇది నెట్టింట వైరల్‌గా మారింది. శ్యామాలి విషయానికి వస్తే.. సైకాలజీ చదువుకున్న ఆమె బాలీవుడ్ దర్శకులు రాకేశ్ ఓం ప్రకాశ్ మిశ్రా, విశాల్ భరద్వాజ్ వద్ద అసిస్టెంట్ దర్శకురాలిగా పనిచేశారు. 'రంగ్‌దే బసంతి', 'ఓంకార' చిత్రాలకు క్రియేటివ్ కన్సల్టెంట్‌గా వర్క్ చేశారు. 2015లో రాజ్ నిడిమోరుతో ఆమె వివాహం జరిగింది. వీరికి ఒక పాప ఉందని సమాచారం. వివాహం తర్వాత రాజ్ రూపొందించిన చిత్రాలకు సంబంధించి ఆమె క్యాస్టింగ్‌లో సాయం చేస్తుండేవారు. ఇదే విషయాన్ని ఆయన గతంలో పలు ఇంటర్వ్యూల్లో చెప్పారు. రాజ్ శ్యామాలి విడిపోతున్నారంటూ కొన్ని రోజుల క్రితం వార్తలు కూడా వచ్చాయి. రాజ్ డీకే సంయుక్తంగా తెరకెక్కించిన 'ది ఫ్యామిలీమ్యాన్ సీజన్ 2', 'సిటడెల్: హనీ బన్నీ'లో సమంత నటించిన సంగతి తెలిసిందే. ఆయా ప్రాజెక్ట్‌ల కోసం వర్క్ చేస్తున్న సమయంలోనే రాజ్‌తో ఆమెకు పరిచయం ఏర్పడింది.







## అర్షద్ నదీమ్, నేను ఎప్పుడూ క్లోజ్ ఫ్రెండ్స్ కాదు: నీరజ్ చోప్రా

**పాకిస్థాన్ జావెలిన్ త్రోయర్ అర్షద్ నదీమ్ తో తనకు బలమైన రిలేషన్ షిప్ లేదని భారత స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా అన్నాడు.**

పాకిస్థాన్ జావెలిన్ త్రోయర్ అర్షద్ నదీమ్ తో తనకు బలమైన రిలేషన్ షిప్ లేదని భారత స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా స్పష్టం చేశాడు. తామిద్దరం ఎప్పుడూ క్లోజ్ ఫ్రెండ్స్ కాదని పేర్కొన్నాడు. భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో నీరజ్ చోప్రా (ఎన్‌సీ) క్లాసిక్ జావెలిన్ టోర్నీ నిరవధికంగా వాయిదా పడిన సంగతి తెలిసిందే. అయితే, ఈ టోర్నీకి అర్షద్ నదీమ్‌ను ఆహ్వానించడంపై దుమారం చెలరేగింది. అయితే, పహల్గాం ఉగ్ర దాడికి రెండు రోజుల ముందు ప్రపంచ స్టార్ త్రోయర్లతో పాటు నదీమ్‌కు ఆహ్వానం పంపానని.. ప్రస్తుత పరిస్థితుల్లో అతడు పోటీపడే అవకాశమే లేదని చోప్రా ఇదివరకే వివరణ ఇచ్చాడు. మే 16న జరగనున్న దోహా డైమండ్ లీగ్ ఆరంభానికి ముందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో నీరజ్ మాట్లాడాడు. ఈ క్రమంలో అర్షద్‌తో ఉన్న ఫ్రెండ్‌షిప్ గురించి విలేకరులు చోప్రాను అడగ్గా ఈ విధంగా సమాధానమిచ్చాడు.

'నదీమ్‌తో నాకు ప్రత్యేకించి బలమైన రిలేషన్ షిప్ లేదని నేను స్పష్టం చేయాలనుకుంటున్నాను. మేము ఎప్పుడూ క్లోజ్ ఫ్రెండ్స్ కాదు. అలా అని మా మధ్య మాటల్లేవని కాదు. అథ్లెట్లుగా మేం మాట్లాడుకుంటాం. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అథ్లెటిక్స్ కమ్యూనిటీలో నాకు మంచి స్నేహితులు ఉన్నారు. ఎవరైనా నాతో మర్యాదపూర్వకంగా మాట్లాడితే నేను కూడా వారిని గౌరవిస్తూ మాట్లాడటానికి ఇష్టపడతాను. ఇలా స్నేహపూర్వకంగా ఉండటం జావెలిన్ త్రోయర్స్ అందరికీ మంచిది. ఎందుకంటే మేం చాలా తక్కువ సంఖ్యలో ఉంటాం. ప్రతి ఒక్కరూ తమ దేశం కోసం పోటీపడుతూ అత్యుత్తమంగా రాణించాలనుకుంటారు' అని నీరజ్ పేర్కొన్నాడు. గతేడాది జరిగిన పారిస్ ఒలింపిక్స్‌లో అర్షద్ నదీమ్ స్వర్ణం సాధించగా.. నీరజ్ రజత పతకం అందుకున్నాడు.



# ఐపీఎల్ జట్లకు ఊరట.. నిర్ణయం మార్చుకున్న దక్షిణాఫ్రికా

**ఆస్ట్రేలియాతో వరల్డ్ టెస్ట్ ఛాంపియన్స్ షిప్ ఫైనల్‌కు ముందు దక్షిణాఫ్రికా క్రికెట్ బోర్డు.. ఐపీఎల్‌కు తమ ఆటగాళ్లు అందుబాటులో ఉండే విషయంలో తన మనసు మార్చుకుంది.**

భారత్, పాకిస్థాన్ సరిహద్దుల్లో ఉద్రిక్తత కారణంగా ఐపీఎల్ వారం పాటు వాయిదా పడిన విషయం తెలిసిందే. మ్యాచ్‌లు తిరిగి మే 17 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ఐపీఎల్ ఫ్రాంచైజీలకు దక్షిణాఫ్రికా ఓ శుభవార్త చెప్పి ఊరట కల్పించింది. మొదట దక్షిణాఫ్రికా క్రికెట్ బోర్డు తమ ఆటగాళ్లు ముందు చేసుకున్న ఒప్పందం ప్రకారం ఐపీఎల్‌కు మే 26 వరకు మాత్రమే అందుబాటులో ఉంటారని ప్రకటించింది. జూన్‌లో తాము ఆస్ట్రేలియాతో డబ్ల్యూటీసీ ఫైనల్ ఆడాల్సి ఉన్న నేపథ్యంలో తమ ప్రథమ ప్రాధాన్యం ఐపీఎల్ కాదని చెప్పింది. కానీ అంతలోనే యూటర్న్ తీసుకొని తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది.

ఈనేపథ్యంలో దక్షిణాఫ్రికా ఆటగాళ్లు ఐపీఎల్‌కు అందుబాటులో ఉండనున్నారు. డబ్ల్యూటీసీ ఫైనల్ కోసం సౌతాఫ్రికా తన సన్నాహక సమయాన్ని తగ్గించుకుంది. షెడ్యూల్ ప్రకారం దక్షిణాఫ్రికా, జింబాబ్వేతో జూన్ 3న వార్మప్ మ్యాచ్ ఆడాల్సిఉంది. కానీ తాజాగా తీసుకున్న నిర్ణయంతో ఈ మ్యాచ్ రద్దయ్యే అవకాశం ఉంది. 'మా షెడ్యూల్‌లో ఓ సవరణ చోటు చేసుకుంది. జూన్ 3 నుంచి మేం డబ్ల్యూటీసీ ఫైనల్ మ్యాచ్ కోసం మా సన్నాహకాలను ప్రారంభించబోతున్నాం' అని క్రికెట్ సౌతాఫ్రికా (CSA) డైరెక్టర్ ఆఫ్ క్రికెట్ ఎనోచ్ న్క్వే మీడియాతో తెలిపారు. ఈ కారణంగా.. కగిసో రబాడ (గుజరాత్ టైటాన్స్), లుంగి ఎంగిడి (రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు), ట్రిస్టన్ స్టబ్స్ (ఢిల్లీ క్యాపిటల్స్), ఐడెన్ మార్‌క్రమ్ (లఖ్‌నవూ సూపర్ జెయింట్స్), ర్యాన్ రికెల్టన్, కార్బిన్ బాష్ (ముంబయి ఇండియన్స్), మార్కో ఎన్సన్ (పంజాబ్ కింగ్స్), వియాన్ ముల్డర్ (సన్‌రైజర్స్ హైదరాబాద్) తమ తమ ఐపీఎల్ జట్లకు మ్యాచ్‌లు పూర్తయ్యేంతవరకు అందుబాటులో ఉండనున్నారు.



## విరాట్ కోహ్లీ వద్ద శిక్షణ తీసుకున్నా: సంజయ్ బంగర్ కుమార్తె

భారత మాజీ క్రికెటర్ సంజయ్ బంగర్ కుమార్తె అనయ బంగర్ విరాట్ కోహ్లీతో ఉన్న ఫ్రెండ్‌షిప్ గురించి గుర్తు చేసుకున్నారు.

భారత మాజీ క్రికెటర్ సంజయ్ బంగర్ కుమార్తె అనయ బంగర్ విరాట్ కోహ్లీతో ఉన్న ఫ్రెండ్‌షిప్ గురించి గుర్తు చేసుకున్నారు. తన తండ్రితో కలిసి కోహ్లీ వద్ద శిక్షణ తీసుకున్నట్లు ఆమె తెలిపారు. అనయ ఒకప్పుడు అబ్బాయే. తన పేరు ఆర్యన్. అయితే తనలో అమ్మాయి లక్షణాలుండడంతో లింగ మార్పిడి చేయించుకుని అనయగా మారింది. తాను క్రికెట్ ఆడే రోజుల్లో సహచర ఆటగాళ్ల నుంచి లైంగిక వేధింపులు ఎదుర్కొన్నట్లు ఇటీవల సంచలన వ్యాఖ్యలు చేసి వార్తల్లో నిలిచింది.

'నేను కోహ్లీ ని చాలాసార్లు కలిశా. మా నాన్నతోపాటు వెళ్లి అతని వద్ద శిక్షణ పొందాను. నేను బ్యాటింగ్ చేయడం చూశాడు. విరాట్ నాకు కొన్ని టిప్స్ చెప్పాడు. అతని బ్యాటింగ్‌ను దగ్గర నుంచి చూసే అవకాశం నాకు లభించింది. తీవ్రమైన ఒత్తిడిని ఎలా హ్యాండిల్ చేస్తావని ఒకసారి అడిగాను. తన బలాలను పూర్తిగా అర్థం చేసుకుని, వాటిపై నమ్మకం ఉంచుతూ సాధన చేస్తానని చెప్పాడు. మైదానంలో తాను ఏం చేయగలననే దానిపై కోహ్లీ స్పష్టతతో ఉంటాడు. మనం ఎలా ఆడుతున్నామనే విషయం మనకు తెలిస్తే తర్వాత మిగతావన్నీ చక్కబడతాయి' అని అనయ వివరించారు. కాగా.. తన బ్యాటింగ్ ప్రాక్టీస్‌కు సంబంధించిన వీడియోను అనయ తాజాగా సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దీనికి నెటిజన్ల నుంచి మంచి స్పందన వచ్చింది.

క్రికెటర్ అవుదామనుకున్నా.. కానీ

తండ్రి సంజయ్ బంగర్ మాదిరిగా అనయ కూడా క్రికెటర్ కావాలని భావించారు. అనయగా మారకముందు దేశవాళీలో ఆడిన అనుభవం ఉంది. అయితే, ఆ తర్వాత ఐసీసీ తీసుకున్న నిర్ణయంతో ఆటకు దూరం కావాల్సిన పరిస్థితి ఎదురైంది. 2023 నవంబర్‌లో మహిళల క్రికెట్‌లోకి ట్రాన్స్‌జెండర్‌లకు అవకాశం లేదని ఐసీసీ నిబంధనలను తీసుకొచ్చింది. ఈ విషయంపై అనయ ఇప్పటికే సోషల్ మీడియా వేదికగా అసంతృప్తి వ్యక్తం చేయడం గమనార్హం.

సంజయ్ బంగర్, కోహ్లీ మధ్య మంచి అనుబంధం ఉన్న సంగతి తెలిసిందే. సంజయ్ టీమ్‌ఇండియాకు, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు బ్యాటింగ్ కోచ్‌గా వ్యవహరించాడు. గతంలో కోహ్లీ ఫామ్ లేమితో ఇబ్బందిపడినప్పుడు బంగర్ సలహాలు విరాట్‌కు ఉపయోగపడ్డాయి.






# రోజూ విరాట్ కోహ్లీ ఆటను చూడ్డానికి ఇష్టపడతా: మైకేల్ అథర్టన్

ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైకేల్ అథర్టన్ ఇటీవలే టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన విరాట్ కోహ్లీ ఆటతీరును కొనియాడాడు. ఇంగ్లండ్ టూర్‌కు ముందు టెస్ట్ కెరీర్‌కు రోహిత్ శర్మ తన రిటైర్‌మెంట్ ప్రకటించిన వారంలోపే విరాట్ కోహ్లీ కూడా తన సుదీర్ఘ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికాడు. ఈనేపథ్యంలో విరాట్ కోహ్లీ ఆటతీరును ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైకేల్ అథర్టన్ కొనియాడాడు. రోజూ కోహ్లీ ఆటను చూడటానికి ఇష్టపడతా అన్నాడు. 'కోహ్లీ క్రికెట్ ఆడుతున్నప్పుడు మనం అతని నుంచి మన కళ్లను పక్కకు తిప్పుకోలేం. అతడు ఆడిన 123 టెస్టు మ్యాచులను రోజూ చూడటానికి నేను ఇష్టపడతా. కోహ్లీ తన హృదయాన్ని టెస్ట్ క్రికెట్‌లో పెట్టాడు. అతడి శక్తి, క్రికెట్‌పై ఉన్న ఆసక్తి అస్సలు తగ్గలేదు' అని మైకేల్ అథర్టన్ అన్నాడు. అలాగే కోహ్లీ ఆడే నాలుగో స్థానం గురించి కూడా మాట్లాడాడు. 'వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ సైకిల్ ప్రారంభం కాబోతోంది. భారత్ తమ జట్టును పునర్నిర్మించే సమయం ఇది. ఇంతవరకు కోహ్లీ 4వ స్థానంలో ఆడాడు. ఇప్పుడు ఆ స్థానాన్ని ఎవరు భర్తీ చేస్తారో తెలియదు. విరాట్ కోహ్లీ కంటే ముందు ఆ స్థానంలో సచిన్ ఆడేవాడు' అని అథర్టన్ గుర్తు చేశాడు.

# ఇంగ్లాండ్‌తో ఐదు ఐదు టీ20లు, 3 వన్డేలు.. జట్లను ప్రకటించిన బీసీసీఐ



భారత మహిళల జట్టు జూన్‌లో ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లి ఆతిథ్య జట్టుతో 3 వన్డేలు, ఐదు టీ20లు ఆడనుంది.

శ్రీలంకలో జరిగిన వన్డే ముక్కోణపు సిరీస్‌ను కైవసం చేసుకున్న భారత మహిళల జట్టు మరో పోరుకు సిద్ధమవుతోంది. టీమ్‌ఇండియా జూన్‌లో ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లి ఆతిథ్య జట్టుతో 3 వన్డేలు, ఐదు టీ20లు ఆడనుంది. జూన్ 28 నుంచి టీ20 సిరీస్, జులై 16న వన్డే సిరీస్ మొదలుకానున్నాయి. ఈ నేపథ్యంలో ఇవాళ సెలక్షన్ కమిటీ జట్లను ప్రకటించింది. షెఫాలీ వర్మ, స్నేహ్ రాణా చాలా రోజుల తర్వాత టీ20 జట్టులోకి వచ్చారు. పేస్ బౌలింగ్ ఆల్‌రౌండర్లు క్రాంతి గౌడ్, సయాలీ సత్‌ఘరే.. ఎడమచేతి వాటం స్పిన్నర్లు నల్లపురెడ్డి శ్రీ చరణి, శుచి ఉపాధ్యాయలకు తొలిసారిగా టీ20లకు పిలుపొచ్చింది.

**టీ20 జట్టు: హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), షెఫాలీ వర్మ, జెమిమా రోడ్రిగ్స్, రిచా ఘోష్ (వికెట్ కీపర్), యాస్తికా భాటియా (వికెట్ కీపర్), హర్లీన్ డియోల్, దీప్తి శర్మ, స్నేహ్ రాణా, నల్లపురెడ్డి శ్రీ చరణి, శుచి ఉపాధ్యాయ్, అమంజోత్ కౌర్, అరుంధతి రెడ్డి, క్రాంతి గౌడ్, సయాలీ సత్‌ఘరే.**

**వన్డే జట్టు: హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), ప్రతీకా రావల్, హర్లీన్ డియోల్, జెమిమా రోడ్రిగ్స్, రిచా ఘోష్ (వికెట్ కీపర్), యాస్తికా భాటియా (వికెట్ కీపర్), తేజల్ హసబ్నిస్, దీప్తి శర్మ, స్నేహ్ రాణా, శ్రీ చరణి, శుచి ఉపాధ్యాయ్, అమన్‌జ్యోత్ కౌర్, అరుంధతి రెడ్డి, క్రాంతి గౌడ్. సయాలీ సత్‌ఘరే.**